కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ మంగళవారం 21 జనవరి 2025
సంపుటి: 14, సంచిక: 292 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## పవన్ ఇంటిపై డ్రోన్ ఎగిరిందా, లేదా!



డ్రోన్ ఎగిరివేతపై దర్యాప్తు చేస్తున్నాం: ఏపీ డీజీపీ ద్వారకా తిరుమల రావు 2



2

## ఇందిరమ్మ ఇళ్ల కోసం... మరో అవకాశం

నేటి నుంచి గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ

# భారత న్యాయ వ్యవస్థపై... ప్రశ్నల వర్షం!





### వైద్యురాలిపై హత్యాచారం... సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు

బాధితురాలి కుటుంబానికి 17 లక్షల పరిహారం

కోల్‌కతాలోని సిల్దా కోర్టు సంచలన తీర్పు

పశ్చిమబెంగాల్ ఆసుపత్రి వైద్యురాలిపై హత్యాచార యత్నం చేసిన నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పట్ల దేశ వ్యాప్తంగా నిరసనలు. బెంగాల్ ప్రభుత్వంతో పాటు బెంగాల్ వైద్య విద్యార్థులు, కోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్తామని తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని ప్రకటించారు. ఈ కేసులో సాక్షాత్తు నిందితుడి తల్లిదండ్రులే మరణశిక్ష కోరడం విశేషం. పైగా సిపిఐ వాదనల తీరును సైతం పలువురు అనుమానించారు. మరోవైపు కేరళ కోర్టు ప్రియుడిని చంపిన ప్రియురాలికి మరణశిక్ష విధించడం చర్చనీయాంశంగా మారింది. దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన వైద్యురాలి హత్యాచారం నిందితుడికి జీవిత ఖైదు విధించగా ప్రియుడిని చంపిన ప్రియురాలికి మరణశిక్ష విధించడంతో భారత న్యాయవ్యవస్థ తీరుపై ప్రశ్నల పరంపర కొనసాగుతుంది. 2



### ప్రియుడిని చంపిన... ప్రియురాలికి ఉరిశిక్ష

2022లో విషం కలిపిన కూల్ డ్రింక్ ఇచ్చి ప్రియుడు శరోన్ రాజ్‌ను ప్రియురాలు గ్రీష్మ చంపిన ఘటన

గ్రీష్మకు సహకరించిన బంధువుకు మూడేళ్ల జైలు శిక్ష

తిరువనంతపురం కోర్టు సంచలన తీర్పు



# ట్రంప్ రిటర్న్స్

### వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ భవనంలో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకార మహోత్సవం

**వాషింగ్టన్ జనవరి 20 (నిఘా న్యూస్):** డొనాల్డ్ రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్ దేశాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయించారు. సోమవారం మధ్యాహ్నం(అమెరికా కాలమానం ప్రకారం) అతిరథ మహారథుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. రాజధాని వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ భవనంలో ప్రమాణ స్వీకారోత్సవ ఘట్టం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రస్తుతం వాషింగ్టన్‌లో తీవ్రమైన చలి ఉంది. దీంతో ఈసారి ఈ కార్యక్రమాన్ని భవనం లోపల ఉండే రోటుండా సముదాయంలో నిర్వహించారు. అంతకుముందు అమెరికా ఉపాధ్యక్షుడిగా తెలుగింటి అల్లుడు జేడీ వాన్స్‌తో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బ్రెట్ కవానా ప్రమాణం చేయించారు. పక్కన తన కుమార్తెను ఎత్తుకుని ఉషా వాన్స్ నిల్చున్నారు. ప్రమాణం అనంతరం అక్కడున్న వారంతా కేరింతలతో జేడీ వాన్స్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

**అతిరథ మహారథులు హాజరు**

ట్రంప్ ప్రమాణస్వీకారోత్సవంలో భారత్ నుంచి అంబానీ దంపతులు పాల్గొన్నారు. అంబానీ కుటుంబానికి ట్రంప్ కుటుంబం ప్రత్యేకంగా ఆహ్వానం పంపిందని ఓ వార్తా సంస్థ తెలిపింది. వీరితో పాటు ప్రపంచ కుబేరుడు టెస్లా అధినేత ఎలాన్ మస్క్, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్, అమెజాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, సీఈఓ జెఫ్ బెజోస్, ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కూడా హాజరయ్యారు. భారత్ తరఫున ..మిగతా 2లో

# దావోస్ చేరుకున్న చంద్రబాబు బృందం



### ఇండియన్ అంబాసిడర్ మృదుల్ కుమార్‌తో భేటీ
### ఏపీలో పెట్టుబడులపై చర్చించిన చంద్రబాబు, లోకేశ్

**అమరావతి జనవరి 20(నిఘా న్యూస్)** దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా ఉన్నారు. జ్యూరిచ్ విమానాశ్రయం నుంచి హిల్టన్ హోటల్‌కు సీఎం చేరుకున్నారు. హిల్టన్ హోటల్‌లో ఇండియన్ అంబాసిడర్ మృదుల్ కుమార్‌తో భేటీ అయ్యారు. అనంతరం పలువురు పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి బృందం సమావేశమైంది. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. తరువాత తెలుగు కమ్యూనిటీ వారితో విరీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఏపీ సీఎం పాల్గొననున్నారు. అనంతరం రోడ్డు మార్గంలో జ్యూరిచ్ నుంచి దావోస్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లనున్నారు. కాగా.. దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం ..మిగతా 2లో

# దావోస్ చేసుకున్న రేవంత్ బృందం



### విజయవంతంగా ముగిసిన సింగపూర్ పర్యటన
### పెట్టుబడులే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం

**హైదరాబాద్ జనవరి 20(నిఘా న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేసుకుంది. ఆయనవెంట ఐటిశ్శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ ఇతర ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనకు ..మిగతా 2లో

## 12 ఏళ్లుగా జగన్ కేసుల ట్రయల్ విచారణ

ఒక్క అడుగు ముందుకు పడలేదని రఘురామ రాజు పిటిషన్

ధర్మాసనాన్ని మార్చిన సుప్రీం కోర్టు

జగన్ బెయిల్ రద్దు కేసులో కీలక పరిణామం



**న్యూఢిల్లీ జనవరి 20(నిఘా న్యూస్):** జగన్ బెయిల్ రద్దుకు సంబంధించి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ మరోసారి మార్చింది. ప్రస్తుతం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం ఈ కేసులను విచారణ జరుపుతుంది. సుప్రీం కోర్టు నిర్ణయంతో జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనానికి జగన్ కేసుల ట్రయల్ విచారణ మారింది. 12 ఏళ్లుగా ట్రయల్ అడుగు కూడా ముందుకు కదలలేదని డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తరఫు న్యాయవాది వాదించారు. అయితే సీబీఐ తరఫు సీనియర్ న్యాయవాది మరో కేసులో వాదనలు వినిపిస్తున్నందున ఈ కేసుకు సంబంధించి వచ్చే వారానికి వాయిదా వేయాలని సీబీఐ తరఫు న్యాయవాది ..మిగతా 2లో

# మైనింగ్‌పై మైలారం గ్రామస్థుల పోరుబాట



పెద్ద ఎత్తున రైతులను అరెస్టు చేసిన పోలీసులు

ఆందోళనకారుల అరెస్ట్‌తో గ్రామంలో ఉద్రిక్తత

ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు పలువురి అరెస్టు

**నాగర్ కర్నూల్ జనవరి 20 (నిఘా న్యూస్)** నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. మైనింగ్ వద్దు.. గుట్ట ముద్దు ..మిగతా 2లో



## కాంగ్రెస్ మద్దతు దారులకే సంక్షేమ పథకాలు

ఘట్కేసర్ మండల పరిషత్తు హాలులో మున్సిపల్ చైర్మన్ భర్త జంగయ్య ప్రకటన

సంక్షేమ పథకాల అమలులో చైర్ పర్సన్ భర్త పెత్తనం ఏంటి

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలి

ఆగ్రహం వ్యక్తపరిచిన కౌన్సిలర్ రమాదేవి 2

## బీర్ల సరఫరా పునరుద్ధరణ

702 కోట్ల బకాయిల విడుదలకు ప్రభుత్వ హామీ

బీర్ల తయారీ సంస్థ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ ప్రకటన




2



2

## జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో... చంద్రబాబు రేవంత్ సమావేశం

## పాడి రైతుల బాగు కోసమే పశు వైద్య శిబిరాలు

### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, జనవరి 20 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామం నందు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధి కోసం ప్రతినిత్యం ఆలోచించే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పశువుల ఆరోగ్యంగా ఉంటేనే పాడి రైతులకు ఆదాయదాయకంగా ఆలోచన చేసి ప్రతి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాలలో ప్రతి ఒక్క పాడి రైతులు వారి పశువుల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచు కోగలరని తెలిపారు.

## అంతర్జాతీయ.. మానవ హక్కుల

### సంఘం కార్యదర్శిగా నియమితులైన పంజాల శ్రావణ్ గౌడ్



**ఉప్పల్, జనవరి 20 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ ప్రధాన కార్యదర్శిగా పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ నేమ్ జి ప్రేమ్ జీ జూబ్లీహిల్స్ లోని రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత ఇచ్చిన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ నేమ్ జీ ప్రేమిజి, రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ జి. చంద్రయ్య , సౌత్ చైర్మన్ సయ్యద్ ఖాజీం అలీ హాశిమి లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు మహమ్మద్ అప్జల్, మాజీ అధ్యక్షులు అగిరప్ప, ఆఫ్రిన్, మొహమ్మీత్, రాజేందర్ రెడ్డి, రామ్ గోపగోని ఎస్సీ ఎస్సీ టీం సైబరాబాద్, సర్దార్ సర్వాయి పాపన్న సేన మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కన్న కిషోర్ గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్సింగ్ విద్యార్థుల దీపం వెలిగించే కార్యక్రమం





**హైదరాబాద్, జనవరి 20 (నిఘా న్యూస్):** మహిళా దక్షత సమితి, బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ 8వ బ్యాచ్ బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల దీపం వెలిగించే కార్యక్రమాన్ని సోమవారం కాలేజీ క్యాంపస్ లో ఘనంగా నిర్వహించినట్లు మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు డా. సరోజ్ బజాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఆదాయపు పన్ను కమిషనర్ డాక్టర్ శ్రీనివాస్ రావు(ఐఆర్ఎస్), గౌరవ అతిథులుగా హిందీ మిలాప్ మేనేజింగ్ ట్రస్టీ విప్మా వీర్, సింధు హాస్పిటల్స్ మెడికల్ ఇమేజింగ్ చీఫ్ డా.జ్వాలా శ్రీకళ, పారిశ్రామికవేత్త సుభాష్ గోయెంకా తదితరులు హాజరైనట్లు తెలిపారు.

## మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




**చిలుకానగర్, జనవరి 20 (నిఘా న్యూస్):** చిలుకానగర్ మున్నూరు కాపు సంఘం సమావేశం సంఘం సలహాదారులు, బిఆర్ఎస్ నాయకులు జల్లి మోహన్ నివాసంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జల్లి మోహన్ చిలుకానగర్ మున్నూరు కాపు సంఘం నూతన క్యాలెండర్-2025 ను సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జల్లి మోహన్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, అన్ని విధాల సంఘానికి సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటాను అన్నారు. సంఘం బలోపేతానికి సభ్యులు తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టే ఏ కార్యక్రమానికైనా తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పలుగుల యాదగిరి, ఉపాధ్యక్షులు నాగు నరసింహ, దుబ్బాని నవీన్, జనరల్ సెక్రెటరీ పార్వతం వెంకటేష్, కోశాధికారి పలుగుల నరేష్ కుమార్, మొట్టే పున్నం రాజు, జల్లి ప్రశాంత్, జల్లి శరత్, తోట సమ్మయ్య లతోపాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీల్లోనూ..

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయాలి

### సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

### సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**వైరా, జనవరి 20 (నిఘా న్యూస్):** మున్సిపాలిటీల్లోని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయాలని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అన్నింటినీ పేదలందరికీ అందించాలని డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీ కార్యాలయం ముందు వందలమంది పేదలతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీలోని పేదలకు వర్తింపజేయాలని, ఉపాధి హామీతో సంబంధం లేకుండా పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని, మున్సిపాలిటీ వార్డుల వారీగా సభలు ఏర్పాటు చేసి అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెంచిన పెన్షన్లు అమలు చేయాలని, మహిళలకు 2500 రూపాయల పథకం తోపాటు రాష్ట్ర ప్రభుత్వ హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకం అమలు చేయక పోవడంతో రెక్కల కష్టం మీద బతికే పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో విలీన గ్రామాల మహిళలు ఉపాధి లేక ఇతర గ్రామాలకు రోజు వారిగా కూలి పనులకు వెళ్తున్నారని, పేద మహిళలను ప్రభుత్వం ఆదుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తించకపోతే వైరా మున్సిపాలిటీలో ఉన్న నాలుగు వేల పేద కుటుంబాలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, ఉపాధి హామీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మున్సిపాలిటీలోని పేదలందరికీ వర్తింప చేయాలని కోరారు. లేనిపక్షంలో పేదలను సమీకరించి భారీ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, మేరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, మండల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు, మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, పారుపల్లి కృష్ణారావు, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మ నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, బాజోజు రమణ, మల్లెంపాటి రామారావు, వాసిరెడ్డి విద్యా సాగర్ రావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం, యనమద్ది రామకృష్ణ, చిత్తారు నాగరాజు, మల్లెంపాటి ప్రసాదరావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కొత్త సీతారామయ్య, మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకటీ, అమరనేని కృష్ణ, కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్షుల నరసింహ చారి, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, చావా కళావతి, ఎస్.డి పాషా, దేవుళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కుసుమ హరనాథ 80వ ఆనంద మేలోత్సవం



### పూజలు నిర్వహించిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు ధార రమేష్

**ఇల్లందు, జనవరి 20 (నిఘా న్యూస్):** శ్రీ కుసుమహరనాథ 80వ ఆనంద మేలోత్సవంలో భాగంగా మూడవ రోజు శ్రీ కుసుమ హరనాధులకు ప్రత్యేక పూజాలు, మహిళల కుంకుమ పూజలు, సంకీర్తనలు, వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్, ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్ ఈ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం కమిటీ స్వామివారి తీర్థ, ప్రసాదలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ మాట్లాడుతూ శ్రీ కుసుమ హరనాథ ఆనందమేలోత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు.ఈ ఉత్సవాల ద్వారా ప్రజల యందు భక్తి భావన ఐక్యత పెంపొందుతుందని పేర్కొంటూ నిర్వాహకులను అభినందించారు. అతి త్వరలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ భవనాన్ని నిర్మించబోతున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో ఉన్నటువంటి ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులకు ఎటువంటి కష్టం వచ్చినా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. పేద ఆర్యవైశ్యులకు విద్య, వైద్య పరంగా ఆర్థిక సాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు అర్వపల్లి రాధాకృష్ణ నరేంద్రుల అను మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్ గందె సురేష్ గోరంట్ల విజయకుమార్ సైఫా రాజశేఖర్ తల్లాడ సాయి పుల్లూరు సతీష్ నాగేశ్వరరావు మేడ రాకేష్ తాటిపల్లి సుబ్బారావు వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్ సత్యంధర్ నాగరాజు లక్ష్మణరావు ఉపేందర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ

### భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



**భువనగిరి, జనవరి 20 (నిఘా న్యూస్):** అర్హులకు రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేలో భాగంగా వివిధ వార్డులలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు అర్హులందరికీ రేషన్ కార్డులు అందించేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు గాని ఖాళీ స్థలం ఉన్నటువంటి వాళ్లకు ఇల్లు గానీ ఇవ్వని తెరాస పార్టీ తీరును ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్న ఈ నెల నుండి అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా ఇవ్వడం జరుగుతుంది. జాబితాలోఏదైనా సాంకేతిక ఇబ్బందులతో రానటువంటి వారు ఎవరు కూడా అధైర్య పడకుండా సమయానికి దరఖాస్తు చేసుకోని వారు రేపటినుండి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మకుండా వార్డు సభ సమావేశాలకు హాజరై తమ ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకురావాల్సిందిగా ప్రజలకు వివరించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే వార్డు సమావేశాల్లో కొత్త వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు అందించనున్నట్టుగా చెప్పారు. ఆయన వెంట ఉడత రమేష్,ఎండి ఇఫ్తాకర్ బోయిని ధనలక్ష్మి,సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి




### గోడ పత్రికను విడుదల చేసిన నేతలు

### సిపిఎం మండల కార్యదర్శి అంజయ్య గౌడ్

**దామరగిద్ద, జనవరి 20 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా 25 వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం దామరగిద్ద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహాసభల గోడ పత్రికలను,కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం సకల జనుల సంక్షేమం కోసం జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాడుతూ అణగారిన జాతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఎం మాత్రమేనని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని భూమి లేని పేదలందరికీ భూమి పంపిణీ చేయాలని,వారి సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్న సిపిఎం పార్టీకి అండగా నిలబడాలని కోరారు. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు సహా రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని అన్నారు. 25 నుండి 28 వరకు 4 రోజుల పాటు మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలలో గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. 25వ తేదీన సంగారెడ్డి పీఎస్ఆర్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ బహిరంగ సభకు దామరగిద్ద మండలం నుండి అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు ప్రజలకు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు జోషి నర్సింహ నారాయణ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్లను దేశం నుండి బహిష్కరించాలి

- మందకృష్ణ మాదిగకు రామ్మూర్తి క్షమాపణ చెప్పాలి
- తెలంగాణ అనాధ హక్కుల సంస్థ అధ్యక్షుడు వెంకటయ్య



**హైదరాబాద్, జనవరి 20 (నిఘా న్యూస్):** మందకృష్ణ మాదిగపై మాల మహానాడు జాతీయ అధ్యక్షులు రామ్మూర్తి వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని వెంటనే క్షమాపణలు చెప్పాలని అనాధ హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో రామ్మూర్తిని రాష్ట్ర వ్యాప్తంగా అనాధలు ఏకమై ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ జరగడమే సామాజిక న్యాయంగా భావించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 30 ఏళ్లుగా సమాజం కోసం పోరాటం చేస్తుంటే పసుల రామ్మూర్తి అనే వ్యక్తి ప్రజలను రెచ్చగొట్టే విధంగా, మందకృష్ణ మాదిగను అవమానకరంగా మాట్లాడటాన్ని ఖండిస్తున్నామని అన్నారు. రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్లకు ఈ దేశంలో ఉండే అర్హత లేదని అసభ్యంగా రెచ్చగొట్టే మాటలు మాట్లాడినందుకు వెంటనే అతనిపై చట్టపరంగా అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

## నేటి నుండి ఉచిత పశు వైద్య శిబిరం

### అనపర్తి ప్రాంతీయ సహాయ సంచాలకులు డా.వై.శ్రీనివాస రావు



**బిక్కవోలు, జనవరి 20 (నిఘా న్యూస్):** బిక్కవోలు మండలంలోని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బిక్కవోలు మండల పరిధిలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు అనపర్తి ప్రాంతీయ సహాయ సంచాలకులు డాక్టర్.వై.శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేది నుండి 27 వ తేది వరకు నిర్వహిస్తారు. 21వ తేదిన రంగాపురం 22 వ తేదీన ఇళ్లపల్లి 23వ తేదీన తోసిపూడి 24వ తేదీన కోమరిపాలెం, వూలపల్లి 25 వ తేదీన అరికరేవుల, కాపవరం 27వ తేదీన బలభద్రపురం, కొంకుదురులో నిర్వహించడం జరుగుతుంది. షెడ్యూల్ ప్రకారం గ్రామాలలో నట్టల నివారణ, సన్న జీవల టీకాలు, వ్యాధుల నిర్ధారణ,చికిత్స మరియు సాధారణ ఆరోగ్య సమస్యలను వైద్యులు గుర్తించి చికిత్స అందచేస్తారని, పాడి రైతులందరూ తమ పశు వులను ఉచిత వైద్య శిబిరానికి తీసుకుని వచ్చి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో.. ప్రసవాల సంఖ్య పెరగాలి

### జిల్లా మాత శిశు సంరక్షణ అధికారిణి డాక్టర్.వై.పవిత్ర



**వికారాబాద్, జనవరి 20 (నిఘా న్యూస్):** జిల్లా పరిధిలోని వైద్య విధాన పరిషత్ సామాజిక ఆసుపత్రులతోపాటు, ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారిణి డాక్టర్ వై పవిత్ర వెల్లడించారు. పర్యవేక్షణలో భాగంగా జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారిణి డాక్టర్ వై. పవిత్ర కోడంగల్ పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి, బొంబరోస్పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి పర్యటించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలని సంబంధిత డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా కృషి చేయాలని వెల్లడించారు. ఈ సందర్భంగా కొడంగల్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి వైద్య నిపుణులు లేరని ఆసుపత్రి డాక్టర్లు వారి దృష్టికి తెచ్చారు. బొంబరోస్పేట్ ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ కొరత ఉందని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఈ.ఓ రజిత, డాక్టర్ సాకేత్, డాక్టర్ హేమంత్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి ఐఏఎస్ అధికారి శరత్ కుటుంబ సభ్యులతో విచ్చేశారు వారిని దేవస్థానం ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.
-శ్రీకాళహస్తి జనవరి 20 (నిఘా న్యూస్):

## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా అభిలాష్




**ధర్మపురి, జనవరి 20 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ నూతన కమిటీని మండల అధ్యక్షులు మద్దునాల మల్లేశం, ప్రధాన కార్యదర్శి సాతరాజుల సుమన్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా నెరువట్ల అభిలాష్, ఉపాధ్యక్షులుగా నెరువట్ల రాకేష్, నెరువట్ల నవీన్, ప్రధాన కార్యదర్శులుగా నెరువట్ల అజయ్ కుమార్, కాల్వల ఆకాష్, కార్యదర్శిగా నెరువట్ల వెంకటేష్, కోశాధికారిగా నెరువట్ల వంశీ, అధికార ప్రతినిధిగా చొప్పదండి రాజు, ముఖ్య సలహదారులుగా నెరువట్ల రాజయ్య, నెరువట్ల మహేందర్, కార్యవర్గ సభ్యులుగా నెరువట్ల లచ్చయ్య, నెరువట్ల ఎర్ర లచ్చయ్య, నెరువట్ల రాజయ్య, నెరువట్ల కిరణ్, మహేందర్, రమేష్, చంద్రయ్య, చొప్పదండి దుర్గయ్య, కల్వల దుర్గయ్య, చొప్పదండి పోచయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తూప్రాన్, జనవరి 20 (నిఘా న్యూస్):** 1994-95 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని ఇమాంపూర్ గ్రామ సమీపంలో గల ఫామ్ హౌస్ లో జరిగింది. ఇందులో భాగంగా ఆ సంవత్సరంలో విద్యనేర్పిన టీచర్లను గౌరవంగా పిలిచి వారిని పూల బొకేలతో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. గత 30 సంవత్సరాల పైచిలుకు కావస్తున్న సందర్భంగా ఆ రోజుల్లో విద్యను అభ్యసించే సమయంలో ప్రతి విద్యార్థి శారీరకంగా మానసికంగా ఎదిగే సమయం కాబట్టి కొంతమేర ముఖ పరిచయాలలో వ్యత్యాసం కొట్టొచ్చినట్టు కనబడింది. అంతేకాకుండా నూతనంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పూర్వపు మిత్రులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పరిచయాలు పెంచుకోవడం జరిగింది. అంతేకాకుండా గడిచిన 30 సంవత్సరాల కాలంలో వారు చేపట్టిన ఉద్యోగాలు గాని, వ్యాపారాలు గాని, వ్యవసాయ సంబంధించిన వారు కానీ జరిగిన ప్రతి అనుభవాన్ని పంచుకోవడం జరిగింది. గడిచిన ఈ సుదీర్ఘకాలంలో ఒక గుర్తుగా ఉండడానికి ప్రతి ఒక్కరినీ శాలువాలతో సన్మా నించుకుంటూ మెమెంటో స్వీకరించడం జరిగింది.

## పాకాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

### ముఖ్యఅతిథిగా హాజరైన పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి



**చంద్రగిరి, జనవరి 20 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో ప్రభుత్వం పశుసంవర్ధక శాఖలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు సోమవారం జనవరి 20వ తేదీ నుండి 31తేది వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతున్నది.పాకాల మండలం అచ్చుమ్మ అగ్రహారం గ్రామంలో నిర్వహించారు.కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి,చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి హాజరైనారు. ఈ సందర్భంగా వారు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ఉన్నటువంటి 70 పశువులకు పిడుదుల మందు పిచికారి చేసి స్ప్రే చేశారు.దూడలకు,పశువులకు నట్టల నివారణ మందు తాగించారు.ముఖ్యంగా గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసారు.ఉచిత పశు ఆరోగ్య వైద్యం నిర్వహించడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.చంగలరాయలు,కావలివారిపల్లి ఉప సర్పంచ్ గిరిజమ్మ, చంద్రశేఖర్, మండలం పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ వి.శ్రీధర్,కె.ఓడ్డేపల్లి పశువైద్యాధికారిణి జి.మోహనకుమారి, పశుసంవర్ధక సహాయకులు కేజీ.అనిల్ కుమార్, ఎస్.సరిత, పి.ఆనంద్, సి.ముని శంకర్, సుధాకర్,జేవిఓ పాల్గొనడం జరిగింది.

# ఫిర్యాదులకు ఖచ్చితమైన పరిష్కారం చూపించాలి

### పిజీఆర్ఎస్ లో 91 అర్జీలు నమోదు..?

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, జనవరి 20 (నిఘా న్యూస్):** అర్జీదారులకు ఖచ్చితమైన సమాచారం అందించాలని,అర్జీలు పెండింగ్ లో ఉంచరాదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అర్జీలపై సత్వర పరిష్కారం అయ్యే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి కార్యాలయంలో ఒక అర్జీల మోనిటరింగ్ అధికారిని, ఒక కంప్యూటర్ ఆపరేటర్ ను ఏర్పాటు చేసుకొని వచ్చే అర్జీలపై పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అర్జీలపై మోనిటరింగ్ అధికారి రోజు వారి సమీక్షిస్తుండాలని పేర్కొన్నారు. వారం లేదా రెండు వారాలకు ఒకసారి జిల్లా అధికారి అర్జీలు పై సమీక్ష చేసుకుంటే అర్జీలు పరిస్థితి తెలుస్తుందన్నారు. మండల స్థాయిలో ఉన్న అధికారులు కూడా వారి కార్యాలయాల్లో జిల్లా స్థాయి కార్యాలయాల్లో ఏర్పాటు చేసుకుంటే అర్జీలు పరిష్కారానికి ఆలస్యం లేకుండా త్వరితగతిన డిస్పోజ్ చేయవచ్చని వెల్లడించారు. అర్జీదారునికి ఖచ్చితమైన సమాచారం అందజేయాలన్నారు. 91 అర్జీలు స్వీకరించగా ఇందులో రెవెన్యూ,



పంచాయతీ రాజ్, సర్వే అండ్ లాండ్ రికార్డులు, ఎపి టౌన్షిప్, ఎపి హౌసింగ్, ఎపి.ఈపీడిసియల్, పశుసంవర్ధక శాఖ, స్కిన్ డెవలప్‌మెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, విభిన్న ప్రతిభా వంతులు, గ్రామీణాభివృద్ధి, వాటర్ రిసోర్సెస్, స్కూల్ ఎడ్యుకేషన్, ఎపి స్కిల్ డెవలప్‌మెంట్, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, దేవదాయ శాఖ, మైన్స్ అండ్ జియాలజి, తదితర శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జడ్పీ సీఈవో శ్రీధర్ రాజ ఉండగా ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదికలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

### ఉప్పల్ లో రజిత రెడ్డి విస్తృత పర్యటన

**ఉప్పల్, జనవరి 20 (నిఘా న్యూస్):** అర్హులకు రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఉప్పల్ డివిజన్ కురుమనగర్, కుమ్మరి బస్తిలలో జరుగుతున్న రేషన్ కార్డుల అర్హుల ఎంపిక సర్వేను సోమవారం రజిత రెడ్డి పరిశీలించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా రజిత రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే వార్డు సమావేశాల్లో కొత్త వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు అందించనున్నట్టుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో దుర్గం నవీన్ యాదవ్ ,టి శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ కుమార్ స్వామి, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి గోవింద్, సందీప్ గౌడ్ మాశెట్టి రాఘవేంద్ర. మీనంపెల్లి ఆండాలు,భాస్కర్ రెడ్డి, సుమన్ రెడ్డి, పూజారి హనుమంతు, బూత్కూరి మదన్ గౌడ్,రవి,గుమ్మడిఎల్లి రాజు, శ్రీనివాస్.కిషోర్, ఖానా గౌడ్,సాయి, తీగ గిరి, శ్రీకర్, అక్కు రవి, పి.రామచందర్ మేడిశెట్టి క్లైమేట్,



సుధాకర్ రెడ్డి సత్యనారాయణ చారి, ఏ రమేష్, నాగరాజు, ఎండి.మాజీద్, బీరప్ప రాజు చారి అమృత, బిక్షపతి సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పుల సన్నాహక సభలో ఏబీఎస్,డిబీఎఫ్ నేతలు

- సుప్రీం కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి
- వర్గీకరణకు మాల సోదరులు సహకరించాలి
- ఏబీఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్
- డిబీఎఫ్ అధ్యక్షుడు మాదాసి సురేష్

**హనుమకొండ, జనవరి 20 (నిఘా న్యూస్):** గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగలు చేస్తున్న ఎస్సీ వర్గీకరణ పోరాటం న్యాయమైనదని వెంటనే సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ప్రముఖ న్యాయవాది,అసైన్ భూమి సమితి (ఏబీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి మహేందర్ దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న తలపెట్టిన వెయ్యి గొంతులు- లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సోమవారం హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం నుండి అంబేద్కర్



సెంటర్ వరకు జరిగిన సన్నాహక ర్యాలీలో వారు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మాదిగల చిరకాల వాంఛ అని ఇందుకోసం వారు గత 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని,వర్గీకరణతోనే మాదిగ, ఉప కులాలకు న్యాయం జరుగుతుందని దీనికి మాల సోదరులు సహకరించాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్, డిబీఫ్ నాయకులు మాట్ల మురళి,మోరే ఐలయ్య,జన్ను ఆనందం,సింగారపు ప్రసాద్, గొడిశాల రాణి తదితరులు పాల్గొన్నారు.-

# లక్ష్మీపురంలో పశువైద్య శిబిరం ప్రారంభం

**సంతబొమ్మాళి, జనవరి 20 (నిఘా న్యూస్):** జనవరి20 నుండి 31 వ తేది వరకూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పశు వైద్య శిబిరాలు శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం లక్ష్మీపురం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం, గర్భకోష వ్యాధి చికిత్స పశు వైద్య సిబ్బందితో సోమవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా 42 పశువులకు చూడు పరీక్షలు,యాభై అయిదు లేగ దూడలకు నత్తల నివారణ మందులు,పద్దెనిమిది పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు,ముప్పై అయిదు పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీపురం గ్రామ పెద్ద,తెలుగుదేశం కార్యకర్త తంగి రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శులు, గోవిందపురం నీటి సంఘం అధ్యక్షులు రెడ్డి అప్పన్న వ్యవరించారు. ముఖ్య అతిథులుగా పశు సంవర్ధకశాఖ టెక్కలి డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ వి.విజయారాజు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహాయ సంచాలకులు డాక్టర్ సత్య ప్రకాష్, టెక్కలి ఏ.వీ.హెచ్.అసిస్టెంట్ డైరెక్టర్ జి.రఘునాథ్, సంతబొమ్మాళి పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం లక్ష్మీ, అప్పారావు, సంతబొమ్మాళి నీటి సంఘం అధ్యక్షులు అల్లు రమేష్, దండుగోపాలపురం మాజీ సర్పంచ్ ఆరంగి వసంతరావు, వడ్డివాడ సర్పంచ్ గూట్ల మల్లేష్, సంతబొమ్మాళి మాజీ



మండల అధ్యక్షులు కర్రి విష్ణుమూర్తి, కోటబొమ్మాళి మండలం పశు వైద్యాధికారి లక్కినేని కిరణ్, సంతబొమ్మాళి పశువైద్యాధికారి కే.అప్పల సూరి, సంతబొమ్మాళి మండలం పారా వెటర్నరీ సిబ్బంది,పశు సహాయకులు, గోపాల్ మిత్రలు పాల్గొనడం జరిగినది.

# గిరిజన స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించండి

### లంబాడి ఐక్యవేదిక భూక్యా రామాంజ నేయులు నాయక్ విజ్ఞప్తి



**బెల్లకొండ, జనవరి 20 (నిఘా న్యూస్):** మండలంలోని న్యూచిట్యాల మాచాయపాలెం ఆర్ అండ్ ఆర్ సెంటర్ గ్రామంలో స్మశాన వాటిక స్థలం కోసం విజయవాడలో తుమ్మలపల్లి కళక్షేత్రంలో జరిగిన గిరిజన ఆదివాసీ సమ్మేళనం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన జాతీయ ఎస్ టి కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్ టి కమిషన్ చైర్మన్ డివిజి శంకరావుతో లంబాడి ఐక్యవేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు భూక్యా రామాంజనేయులు నాయక్ కలిసి గ్రామ సమస్యలపై ఫిర్యాదు చేశారు. పులిచింతల ప్రాజెక్ట్ ముంపు గ్రామలైన చిట్యాల, చిట్యాల తండా, కేతవరం, కేతావరం తండా,బోధనం, కోళ్లూరు గ్రామాల గిరిజన ప్రజలని మాచాయపాలెం ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో తరలించి నేటికీ సుమారు 14 సంత్సరాలు గడుస్తున్నా ఎన్ని ప్రభుత్వాలు మారిన గిరిజన బ్రతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఎన్నో సార్లు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన చూస్తాం చేదాం అనుటున్నారే గానీ స్మశాన వాటిక స్థలం చూపడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. గ్రామంలో మౌలిక సదుపాయలు డ్రైనేజీ,త్రాగునిటీ, అంగన్వాడీ భవనాలు, ప్రాథమిక స్కూల్ సమస్యలు కూడా ఉన్నాయి వివరంగా లంబాడి ఐక్య వేదిక పల్నాడు జిల్లా రాష్ట్ర అధ్యక్షులు భూక్యా రామాంజనేయులు నాయక్ జాతీయ ఎస్ టి కమిషన కి తెలియచేసారు. స్మశాన వాటిక స్థలంపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ కి జాతీయ ఎస్ టి కమిషన్, రాష్ట్ర ఎస్ టి కమిషన్ ద్వారా ప్రతిపదానలు పంపి స్మశాన వాటికి స్థలం సమస్యని పరిష్కరిస్తామని తెలిపారు.

## బావిలో గుర్తుతెలియని వ్యక్తి శవం

### ఆసుపత్రికి తరలించిన పోలీసులు



**మనోహరాబాద్, జనవరి 20 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని పోరడోని కుంట సమీపంలో గల నర్రల సంజీవ వ్యవసాయ బావిలో గుర్తుతెలియని 35 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి శవం కనబడగా ముప్పిరెడ్డిపల్లి గ్రామ సెక్రెటరీకి సమాచారం అందించారు. పంచాయతీ సిబ్బంది అక్కడికి చేరికొని, గుర్తు తెలియని వ్యక్తి శవం నీటిలో తేలియాడుచున్నదనీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తక్షణమే పోలీసులు అక్కడికి చేరుకొని బావిలో నుంచి శవాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రాజగోపాలరావు



**శ్రీకాకుళం, జనవరి 20 (నిఘా న్యూస్):** పకడ్బందీగా పశుసంవర్ధక శాఖ వైద్య శిబిరాలు ఏర్పాటు, పశు వైద్య ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ డైరెక్టర్ రాజగోపాలరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 20 నుండి 31 వరకు పదిరోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పశు వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి అనారోగ్య పశువులకు వైద్యం ఉచితంగా అందిస్తామని శ్రీకాకుళం జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కంచరాన రాజగోపాలరావు చెప్పారు. పశువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. మూగ జీవులైన పశువులకు మెరుగైన వైద్యం అవసరం అని గుర్తించి పశు వైద్యాశాలలు లేని గ్రామాల్లో ప్రత్యేక పశువైద్య శిభిరాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గతంలో గ్రామాల్లో వ్యాధి నివారణ టీకాలు పడని పశువులకు జబ్బవాపు, గొంతువాపు,ముద్ద చర్మవ్యాధి, గాలికుంటి వ్యాధి, టీకాలు అన్ని పశు వైద్య కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయి అని అన్నారు.శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్య శిబిరాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని చెప్పారు. పాడి రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## మహానాడు అధ్యక్షుడిపై డిసిపికి ఫిర్యాదు

### మందకృష్ణ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు




**అంబర్ పేట, జనవరి 20 (నిఘా న్యూస్):** గోదారిఖని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు అధ్యక్షుడు పసుల రాంమ్మూర్తి పై చట్టరీత్యా చర్యలు ఎమ్మార్పీఎస్ నాయకులు పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం లాయర్ మల్లన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బడుగుల బాలకృష్ణ, కొయ్యడ రమేష్,వంగూరి శ్రీహరి, కె.శంకర్ రావు,బీవీ రమణ, పల్లె రాజు, అశోక్ తదితరులు ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామిని కలిసి ఫిర్యాదు చేశారు.మంద కృష్ణ మాదిగను ప్రజలే తరిమికొట్టి చంపుతారని, మంద కృష్ణ మాదిగను బహిష్కరించాలని ఉద్రిక్తతలు చెలరేగేలా విధంగా మీడియాతో మాట్లాడిన పసుల రాంమ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అతనిపై క్రిమినల్ కేస్ నమోదు చేయాలని,మంద కృష్ణకు ఆయన కుటుంబానికి రక్షణ కల్పించాలని వారు డిసిపికి విజ్ఞప్తి చేశారు.-

## చర్చికి స్థలం కేటాయించాలని ఆర్డీవోకు వినతి



**బాలాపూర్, జనవరి 20 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కురుమల్ గూడ లో చర్చి నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డిని కలిసి వాయిస్ ఆఫ్ ఇమాన్యుయెల్ చర్చ్ తరపున తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ జేఏసీ జీలకర రవికుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఇమాన్యుల్ వాయిస్ ఆఫ్ ఇండియా తరపున ఆ ప్రాంతంలో ప్రార్థనలు జరుగుతున్నాయని, పరిసర ప్రాంతాల్లో చర్చి లేకపోవడంతో అక్కడ 150 కుటుంబాలు ప్రార్థన చేసుకుంటున్నారని, చర్చికి స్థలం కేటాయించాలని కోరినట్లుగా తెలిపారు. గతంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించగా వారు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి వాయిస్ ఆఫ్ ఇమ్మానుయేల్ చర్చ్ పాస్టర్ బంగారి రమేష్ పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పులో.. భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం పెంపు

- కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన కేంద్ర మంత్రి, ఎంపీ ఈటల
- బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు జెల్లీ శైలజ వెల్లడి



**మేడ్చల్, జనవరి 20 (నిఘా న్యూస్):** కండ్లకోయ నుండి ఏళ్లంపేట్ వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా భూములు,ఇండ్లు కోల్పోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున నష్ట పరిహారం ఎక్కువ ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నాయకులు నంద రెడ్డి,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకొని పోవడం జరిగిందని తెలిపారు. భూములు, ఇండ్లు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే విధంగా నష్టపరిహారం ఇవ్వవలసిందిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల వెంటనే స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకొని పోవడంతో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే విధంగా నష్టపరిహారం చెల్లిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ తో పాటు పలువురు జిల్లా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా భూములు,ఇండ్లు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే విధంగా సమస్యను కేంద్ర మంత్రి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన బిజెపి రాష్ట్ర నాయకులు నందరెడ్డికి,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు బాధితుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు జగన్ గౌడ్,లవంగ శ్రీకాంత్,వేలూరి సంతోష్ గుప్త,జకట ప్రేమ్ దాస్,చర్వుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,కానుకంటి వంశీ విజయ్ వంజరి,జకట బాబు రాజు,అవినాష్,బొజ్జ వంశీ,మహేష్,గౌలికర్ మహేష్, సాకరబోయిన వెంకటేష్,ఈశ్వర్ కురుమ,అర్జున్,దగ్గు రాజు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానముకు అనుబంధాలయమైన శ్రీ విజ్ఞానగిరిపై వెలసి ఉన్న శ్రీ కుమారస్వామి సన్నిధానం వద్ద ఉన్న శ్రీ వినాయక స్వామి మహా కుంభాభిషేకం, వాహనాల మండపం మహా కుంభాభి షేకాన్ని దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకరన్ గురుకుల్ ఆధ్వర్యంలో వేద పండితులు,పౌరోహితులు పూర్ణాహుతి మహా కుంభాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

*-శ్రీకాళహస్తి, జనవరి 20 (నిఘా న్యూస్):*

## లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు




**ధర్మపురి, జనవరి 20 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలోని పత్తిపాక, నాయకంపల్లి గ్రామాలలో మంగళవారం గ్రామ సభలు నిర్వహించనున్నట్లు పంచాయితీ సెక్రటరీ కిరణ్ కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటలకు పత్తిపాక, మధ్యాహ్నం 2 గంటలకు నాయకంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలుకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు ఉంటాయని, అర్హులై ఉండి పేర్లు రానివారు ఉంటే గ్రామ సభలలో దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. కావున రెండు గ్రామాల ప్రజలందరూ పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేయగలరని కోరారు.

## ప్రజావాణి ఫిర్యాదుల సరస్వర పరిష్కారం



**నారాయణపేట, జనవరి 20 (నిఘా న్యూస్):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెంషాలం ఆర్డీవో రామచంద్ర, ఏవో జయసుధ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జనవరి 23 వరకు వార్డు సభలు



**బాలాపూర్, జనవరి 20 (నిఘా న్యూస్):** జనవరి 21 నుండి 23 తారీకు వరకు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుకు సంబంధించి వార్డు సభలు నిర్వహించబడునని కమిషనర్ పి సరస్వతి ఒక ప్రకటన తెలిపారు. ఆయా వార్డు సభలలో ఆయా కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు, పాల్గొంటారని ఈ సభలలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులపై అభ్యంతరాలు ఉంటే పరిశీలించబడుతాయని, దరఖాస్తు చేసుకొనివారు దరఖాస్తు చేసుకోవచ్చనని, రేషన్ కార్డులకు సంబంధించి కొత్తగా పేర్లు నమోదు చేసుకోవచ్చునని తెలియజేశారు. ఈనెల 21న 15 16 17 18 11 12 13 14 వార్డులలో 22 తారీఖున 1,2, 3, 4,5, 20, 21,22,23, 24,25,26,28,29,30 వార్డులు, 23న 6,7,8,9, 10, 19,27,31 వ వార్డులలో ఆయా వార్డులకు కేటాయించిన వార్డు ఆఫీసర్ల తో సభలు నిర్వహిస్తారని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

### పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



**మాడుగల, జనవరి 20 (నిఘా న్యూస్):** పాడి రైతులందరూ పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగ పరచుకోవాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి విజ్ఞప్తి చేశారు. సోమవారం చీడికాడ మండలం చెట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరంలో పాల్గొన్న ఆయన సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విశాఖ డైరీ చైర్మన్ అడారి ఆనంద్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

## ప్రతీ పేదవారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు

- నేటి నుంచి 23 వరకు లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభలు
- మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జ్ కెఎల్ఆర్



**మహేశ్వరం, జనవరి 20 (నిఘా న్యూస్):** ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసాకు అర్హులను గుర్తించేందుకు ఈ నెల 21 నుంచి 23 వరకు తెలంగాణ వ్యాప్తంగా గ్రామసభలు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించనున్నట్లు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు వచ్చిన లిస్టుల్లో పేర్లు లేకున్నా, మరోసారి గ్రామ సభలో దరఖాస్తులు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న కే ఎల్ ఆర్.నియోజకవర్గ అధికారులు, పార్టీ నేతలతో చర్చించారు. అర్హులకు అన్యాయం జరగకుండా అనర్హులను ఏరివేసేలా కాంగ్రెస్ సేన అధికారులకు సహకరించాలని కోరారు. మహేశ్వరం, కందుకూరు, తుక్కుగూడ, జల్ పల్లి, బడంగ్ పేట, మీర్పేట్, ఆర్కేపురం, సరూర్ నగర్ మండల, డివిజన్ లో కాంగ్రెస్ నాయకులు రేపటి నుంచి జరిగే గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేసి అధికార యంత్రాంగానికి అందుబాటులో ఉండాలని కిచ్చెన్న సూచించారు. సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బృందం సింగపూర్ లో అనేక పారిశ్రామిక ఒప్పందాలు చేసుకుని దావోస్ చేరుకున్నారని కేఎల్ఆర్ తెలిపారు. అంతర్జాతీయ ఆర్థిక (పెట్టుబడులు) సదస్సు ద్వారా తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరగనుందని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఫోర్త్ సిటీ, స్కిల్ యూనివర్సిటీలో పెట్టుబడులకు అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నారని కేఎల్ఆర్ గుర్తు చేశారు.

## కమ్యూనిటీ హాల్ పార్కు అభివృద్ధికి కృషి



### మల్లాపూర్ లో ఎమ్మెల్యేతో కలిసి పర్యటించిన ఎంపీ ఈటల

**మల్లాపూర్, జనవరి 20 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ సర్వే నెంబర్ 43,44,45 లోని ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న టిఎస్ఐసిసికీ చెందిన ఖాళీ స్థలంలో స్థానికులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ ని కలవగా ఆయన సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి స్థలంలో కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంబిసి చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ నాయకులు భాస్కర్, లక్ష్మి నారాయణ, బాబు, దుర్గయ్య వాసు అంజి తదితరులు పాల్గొన్నారు.

## కొట్టారింగ్ ఆదివాసి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించండి

### గ్రీవెన్స్ లో కలెక్టర్ కు ఫిర్యాదు
### న్యూ డెమోక్రసీ నేత వంకల మాధవరావు



**శ్రీకాకుళం, జనవరి 20 (నిఘా న్యూస్):** పలాస మండలం కొట్టారింగి తాళభద్ర ఆదివాసి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలంటూ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వంకల మాధవరావు,భారత్ కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) జిల్లా కన్వీనర్ జుత్తు.వీరాస్వామి స్థానిక ఆదివాసిలతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. పలాస మండలం తర్లాకోట పంచాయతీ కొట్టారింగ్ తాళపద్ర, గట్టూరు, బాపనూరు,బాలాజీ ఊరు, పుత్రియ తదితర ఆదివాసి గ్రామాలు రహదారి సౌకర్యం లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. ఏడు ఆదివాసి గ్రామాలు వర్షం పడితే నరకయాతన అనుభవిస్తున్నారని రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ఆవేదన చెందారు. గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తరలించాలంటే అంబులెన్స్ రావట్లేదని, డోలీతో తరలించాల్సి వస్తుందని, అనాగరికంగా అమానవీయంగా ఉంటుందని ఆయన కలత చెందారు. యుద్ధ ప్రతిపాదికన పలాస నుండి గొప్పిలి రోడ్ ను కలుపుతూ కొటారింగ్ వరకు రహదారి సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.పాలకులు 80 ఏళ్ల స్వాతంత్రం అని చెప్పబడుతున్నప్పటికీ ఆదివాసి గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించలేదని, పాఠశాల సౌకర్యం కొఠారి గ్రామానికి లేదు.త్రాగడానికి మంచినీటి సౌకర్యం లేదు. అంగన్వాడి సెంటర్ లేదు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు లేకుండా పోయాయి.ఆదివాసీలకు సమాజంలో జీవించే హక్కును గుర్తించాలని, ఆదివాసీల పట్ల పాలకుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.అధికారులు కొంత బాధ్యత యుతంగా ఆలోచించి ఆదివాసి గ్రామాలకు రహదారి సౌకర్యం,విద్యా, వైద్యం మౌలిక సౌకర్యాలు అన్ని కల్పించాలని, త్రాగునీటి సమస్య ఇప్పటికీ తీవ్రంగా కొఠారింగి, గట్టూరు గ్రామానికి ఉంటున్నాయని తక్షణమే నీటి కొరత నివారించాలని అందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకొని త్రాగునీటి సమస్యకు పరిష్కారం చేయాలని కోరారు.ఆయనతో పాటుగా సవర భవన్, కుమార్ ఇజ్రాయిల్, పాపారావు,సుబ్బారావు, శాంతి, లక్కీ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

### అశ్వరావుపేట ఎంవిఐ జనార్ధన్ రెడ్డి



**అశ్వారావుపేట, జనవరి 20 (నిఘా న్యూస్):** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అశ్వరావుపేట రవాణా శాఖ చెక్ పోస్ట్ నందు డ్రైవర్లకు, వాహనదారులకు ఎంవిఐ జనార్ధన్ రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1 నుంచి 31 వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రభుత్వం నిర్వహిస్తుందని ఇందులో భాగంగా ప్రతి ఒక్కరికీ రోడ్డు భద్రతా చర్యలు, నియమ నిబంధనలు పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రాత్రి వేళల్లో జరిగే ప్రమాదాల్లో వాహనాలకు రేడియం స్టిక్కర్ లేకపోవటం ఒక ప్రధాన కారణం అని, కాబట్టి ప్రతి వాహనానికి రేడియం స్టికర్ అతికించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు వీలు కలుగుతుంది అని, రాత్రి వేళల్లో ప్రయాణం చేసేటప్పుడు వాహనాలకు రేడియం స్టికర్ ఉంటే ఇతర వాహనాలు అప్రమత్తం అవుతాయని పేర్కొన్నారు. రేడియం స్టికర్ లేని పలు వాహనాలకు జనార్ధన్ రెడ్డి స్వయంగా తన సిబ్బందిలు ప్రవీణ్ కుమార్, క్రాంతి కుమార్ తో కలిసి స్టికర్లను అతికించారు.

## మేడ్చల్ బిజెపి అధ్యక్షురాలు శైలజకు సన్మానం




**మేడ్చల్, జనవరి 20 (నిఘా న్యూస్):** బిజెపి మేడ్చల్ మున్సిపాలిటీ నూతన అధ్యక్షురాలుగా బాధ్యత తీసుకున్న శైలజను, బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లంపేట్ గౌరారం జగన్ గౌడ్ శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నూతన మున్సిపల్ అధ్యక్షురాలు జల్లి శైలజ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. నూతన ఉత్సాహంతో రాబోయే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో బిజెపి సత్తా చాటుతుందని భీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిజెపి రాష్ట్ర నాయకులు నారెడ్డి నందారెడ్డి, మున్సిపాలిటీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, ప్రేమ్ దాస్,సంతోష్ గుప్తా, వంశీ రెడ్డి, ఈశ్వర్,మహేష్, గౌలికర్, మండల కార్యదర్శి మహేష్, గోపు నాగరాజు, బీజేవైఎం వంశీ, హరిబాబు రెడ్డి, అర్జున్, జాకట బాబు, పుష్ప, మల్లారెడ్డి, టైలర్ రాజు, పూరషోత్తం, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి లబ్ధి దారుల ఎంపికకు గ్రామ సభలు

### ముస్తాబాద్ తహసిల్దార్ సురేష్



**ముస్తాబాద్, జనవరి 20 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలంలో ఈ నెల 21న ప్రభుత్వ అభివృద్ధి పథకాల లబ్ధిదారుల ఎంపికపై మొర్రాపూర్, సేవాలాల్ తండా, రామలక్ష్మణుల పల్లె, చికోడు, రామిరెడ్డి పల్లె, మద్దికుంట, 22న మోహిని కుంట, తెర్లుమద్ది, ఆవునూరు, గూడూరు, కొండాపూర్, బంధనకల్, 23న పోతుగల్, ముస్తాబాద్, నామాపూర్, మొర్రాయిపల్లి, వెంకట్రావుపల్లి, 24న గన్నవాని పల్లె తుర్కపల్లి గూడెం, గోపాల్ పల్లె, గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లుగా సోమవారం తాహసిల్దార్ సురేష్ ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో కోళ్ల ఫారాలు, రైస్ మిల్లులు , పెట్రోల్ పంపులు, వ్యవసాయ భూముల్లో నిర్మించుకున్న, వ్యవసాయ భూములకు రైతుబంధు తీసుకొనటువంటి రైతులు అట్టి భూములను రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బీరయ్య, పంచాయతీ కార్యదర్శి రమేష్, భూమేష్, ఆర్ ఐ రఘు, సర్వే అధికారి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జల్పల్లిలో నేటి నుండి వార్డు సభలు

### జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్ రామ్



**జల్ పల్లి, జనవరి 20 (నిఘా న్యూస్):** అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు వర్తింప చేయడానికి జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో నేటి నుండి వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్ తెలిపారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులో 21,22 తేదీలలో వార్డు సభలు నిర్వహిస్తున్నామన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలలో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల జాబితా వివరాలు అధికారులు పరిశీలించడంతోపాటు, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని, చివరి లబ్ధిదారుని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజా పాలనలో ఇదివరకే రేషన్ కార్డు దరఖాస్తు చేసుకున్న, జాబితాలో అర్హులైన వారి పేరు లేని యెడల మరల దరఖాస్తు చేసుకునే సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలు, కౌన్సిల్ సభ్యులు అందరూ సహకరించి వార్డు సభలను జయప్రదం చేయాలని కమిషనర్ కోరారు.

# గ్రామ సభల్లోనూ దరఖాస్తులు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, జనవరి 20 (నిఘా న్యూస్):** ఈ నెల 21నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగినదని, దరఖాస్తు తీసుకుంటామని, లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు, అందుకు గాను ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయి దరఖాస్తులు పరిశీలన చేయడం జరిగిందని, 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు ఆరు వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, గ్రామ సభలో అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభలో అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభల్లో ఇచ్చిన దరఖాస్తులను కూడా



పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామాల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపిడిఓలను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## రహదారి భద్రత పై విద్యార్థుల ర్యాలీ

### ముస్తాబాద్ ఎస్సై గణేష్.




**ముస్తాబాద్, జనవరి 20 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలో రోడ్డు భద్రత మాసాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశానుసారం హెల్మెట్ వినియోగంపై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరుతూ, ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గణేష్ మాట్లాడుతూ టూ వీలర్ వాహనాదారు హెల్మెట్ ధరించి వాహనం పై నెమ్మదిగా వెళ్లాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపకూడదని సురక్షితంగా గమ్యం చేరే విధంగా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో.. ఔషధాలు అందుబాటులో ఉండాలి

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ



**వికారాబాద్, జనవరి 20 (నిఘా న్యూస్):** జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రలు, ఔషధాలు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ వెల్లడించారు. ఔషధాల కొరత లేకుండా చూసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ ను సూచించారు. జిల్లా పరిధిలోని పరిగి పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ పర్యటించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ తో కలిసి ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఫుడ్ క్యాటరింగ్ విభాగాన్ని సందర్శించి రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. అత్యవసర వైద్య విభాగంలో, ఓ.పి విభాగంలో సంబంధిత డాక్టర్లు రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి అహర్నిశలు కృషి చేయాలని స్పష్టం చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ కేంద్ర వైద్య బృందం జిల్లా పరిధిలో నేటి మంగళవారం పర్యటించనున్నారని ఈ సందర్భంగా డాక్టర్లకు సూచించారు.

## కశ్మీరీ పండితులకు భారత్ సురక్ష సమితి నివాళులు



**జగిత్యాల, జనవరి 20 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన కశ్మీరీ పండిట్ల ఊచకోత ఘటనలో మరణించిన పండిట్ లకు నివాళులు అర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు మాట్లాడుతూ నడిమార్గ్ గ్రామంలో సైనిక దుస్తుల్లో వచ్చిన లష్కరే తొయిబాకు చెందిన ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. 24 మంది కశ్మీరీ పండిట్లను విచక్షణారహితంగా తుపాకీతో కాల్చిచంపారు. కశ్మీరీ పండిట్లను ఇళ్ల నుంచి బయటకు లాక్కొచ్చి వరుసగా నిలబెట్టి ఉగ్రవాదులు కిరాతంగా కాల్చిచంపారు. కశ్మీర్‌లో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చొరవ వల్ల ఈరోజు ప్రశాంత వాతావరణం నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, పుప్పాల సత్యనారాయన, అక్కినపెల్లి కాశీ నాదం, సింగం గంగాధర్, నారెందుల శ్రీనివాస్ వేముల దేవరాజ, చల్ల గంగాధర్, గధసు భూమయ్య, బండారి మల్లికార్జున్, తునికి అంజయ్య, ఎడమల వెంకట్ రెడ్డి, భోగ దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**చొప్పదండి, జనవరి 20 (నిఘా న్యూస్):** ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు గోదావరి జలాలను విడుదల చేయడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన యేసంగి పంటలు ఎండిపోకుండా చివరి మడి వరకు సాగునీరు అందజేస్తున్న ఘనత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు దక్కుతుందన్నారు. గంగాధర గడ్డపై గోదారమ్మను పరవళ్ళు తొక్కించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అపర భగీరథుడిగా మారాడని కొనియాడారు. గత కేసిఆర్ ప్రభుత్వం హాయంలో 10 ఏండ్లలో ఒక్కసారి కూడా జనవరి మాసంలో నీటిని విడుదల చేయలేదని గుర్తు చేశారు. పంటలు ఎండిపోతున్నాయి సాగునీరు విడుదల చేయించాలని రైతుల కోరితే రాళ్ల వాన పడి పంటలు ఎండిపోయాయి. అనుకోవాలని రైతులను అవమానపరిచిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులదని గుర్తు చేశారు.



నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ తోట కరుణాకర్, మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, బూరుగు గంగన్న, వొడ్నాల యగ్నేష్ రాచమల్ల భాస్కర్, గంగాధర సుదర్శన్, నాగేందర్, పడాల రాజయ్య, తాళ్ల శ్రీనివాస్, నగేష్, గుజ్జుల బాపురెడ్డి, నరస గౌడ్, అట్ల రాజిరెడ్డి, బత్తిని సత్తయ్య, మోహన్ రెడ్డి, జారతి సత్తయ్య,రాజేశం, మ్యాక వినోద్, ఆది పెల్లి శ్రీనివాస్, కరీం, సంపత్, కుమారస్వామి, ముచ్చె శంకర్, పల్నాటి శంకర్, మధు, కరుణాకర్ రైతులు పాల్గొన్నారు.

## కాప్రాలో రియూజ్ రెడ్యూస్ రీ సైకిల్ పై అవగాహన




**కాప్రా, జనవరి 20 (నిఘా న్యూస్):** కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ మిషన్ స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో భాగంగా రియూస్ రెడ్యూస్ రీసైకిల్ విషయాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడంలో భాగంగా కాప్రా సర్కిల్ కుషాయిగూడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఆర్ ఆర్ ఆర్ పై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నిరుపయోగమైన వస్తువులను జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ ఏర్పాటు చేసే సెంటర్లకు అందించాలని సెంటర్లకు అందించాలని విద్యార్థులకు తెలియజేస్తూ వారి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు కూడా పిల్లలు తెలియజేయాలని చెప్పారు. త్రిపుల్ ఆర్ కు సంబంధించిన చాలా వస్తువులను తడి చెత్త పొడి చెత్తకు సంబంధించిన వస్తువులను విద్యార్థుల ముందు ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ బాపు రెడ్డి మాట్లాడుతూ పిల్లలు భావిభారత పౌరులు అని వారికి ఈ విషయాలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని తద్వారా మన రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, జవాన్ రాజన్ రామకృష్ణ దశరథ్ కృష్ణ ఎస్ఎఫ్ ఏ లు మంజుల, సుజాత,లక్ష్మి శిరీష, అరవింద్ ,అశ్విని ప్రసాద్ ,ఇన్చార్జి ఎస్ఎఫ్ఏ లు వరలక్ష్మి అంజలి శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వలిగొండలో నేటి నుండి గ్రామ సభలు

### ఎంపిడిఒ డి.జితేందర్ రెడ్డి



**వలిగొండ, జనవరి 20 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం నుండి తెలంగాణ ప్రభుత్వం అమలు చేసి వివిధ పథకాల ఎంపిక కోసం ఈనెల 21 నుండి 24 వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వివిధ పథకాల ఎంపికలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని వలిగొండ ఎంపీడీవో డి.జితేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం అక్కంపల్లి, చిత్త పురం, దాసిరెడ్డిగుడెం, దుప్పెల్లి, ఎదుళ్ళ గూడెం, గోకారం,గొల్నేపల్లి, కంచెనపల్లి, నర్సయగూడెం, బుదవారం గోపరాజు పల్లి, గురునాథ్ పల్లి, కేర్చిపల్లి, లోతుకుంట, యం.తుర్కపల్లి, మందాపురం, ముద్దాపురం, నాగారం, పులిగిల్ల, సంగెం, టేకుల సోమవారం, గురువారం జంగారెడ్డిపల్లి, లింగరాజు పల్లి, మొగిలిపాక నర్సాపూరం, నాతాళ్ల గూడెం, రెడ్లరేపాక, సుంకిశాల, వలిగొండ, వర్కట్ పల్లి, వెంకటాపురం, శుక్రవారం జాలుకాలువ, నెమలి కాల్వ, పహిల్వాన్ పురం, ప్రొద్దటూర్, వెల్వర్తి, వేములకొండ, అరూర్, గ్రామాలలో గ్రామసభలు ఉంటాయని ఆయా గ్రామ సభలలో లబ్ధిదారులు పాల్గొని గ్రామసభలో లబ్ధిదారులు ఎంపికకు సహకరించాలని ఎంపీడీవో మండల ప్రజలకు తెలిపారు.

## ఉద్యమకారులను ప్రభుత్వం ఆదు కోవాలి

### రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు సుల్తానా యాదగిరి






**హైదరాబాద్, జనవరి 20 (నిఘా న్యూస్):** తెలంగాణ మలిదశ ఉద్యమ రాష్ట్ర సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులో బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సచివాలయంలో కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు గుర్తింపు కార్డు, 250 చదరపు గజాల ఇంటి స్థలము, ఇంటి నిర్మాణాన్ని ప్రభుత్వమే భరించి, నెలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి, రంగారెడ్డి రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ కళాకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డోలక్ యాదగిరి సూర్యాపేట జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ అంజలి మంటి మహిళా కమిటీ రాష్ట్ర కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు చేర్యాల గాజుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కోర్టు అడిషనల్ పిపి గా రవికిరణ్



**వరంగల్, జనవరి 20 (నిఘా న్యూస్):** వరంగల్ ఫస్ట్ అడిషనల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పస్తం రవికిరణ్ అదనపు బాధ్యతలు సోమవారం స్వీకరించారు. రవికిరణ్ నియామకం పట్ల న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, స్థానిక రంగసాయిపేట 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన జాతీయ అవార్డు గ్రహీత మండల నరసింహారాములు మిమిక్రీ నంది పురస్కార్ అవార్డు గ్రహీత రాగి దామోదర్ పూర్వ మిత్ర సంఘం అధ్యక్షులు చందా మనోహర్ రేకులపల్లి దామోదర్ పాకాల రవీ కౌటం రమేష్ బూర సంతోష్ బత్తిని వీరభద్రయ్య కొండ్రెడ్డి నవీన్ రెడ్డి కొండోజు నాగరాజ చారి కేదాశి రాజేష్ వనం రామకృష్ణ పూల మల్లికార్జున్ దామర కొండ కరుణాకర్ కోల రాము బక్కి రంజిత్ పస్తం బిక్షపతి మునుకుంట్ల చంద్రమౌళి మిత్రులు పలువురు అభినందనలు తెలియజేశారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

### అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు

**మేడ్చల్ కలెక్టరేట్ జనవరి 20 (నిఘా న్యూస్):** కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సోమవారం జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియతో కలిసి జిల్లా అధికారులు, పోలీసు అధికారులతో సమీకృత అధికారుల సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్ విభాగం వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించాలని, స్టేజ్, సీటింగ్, పిఎ సిస్టమ్, త్రాగునీరు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సందేశ పుస్తకమును నిర్దేశించిన సమయంలోపు రూపొందించాలని, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ లో మెడికల్ టీమ్ తో ఎమర్జెన్సీ సేవలు, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉత్తమ సేవలందించే ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలు పంపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసే స్టాల్స్ ఏర్పాట్లకు సన్నదంగా ఉండాలని సంబంధిత శాఖ అధికారులను




ఆదేశించారు. జిల్లా అధికారులు సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు నిర్వహించే ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను జిల్లా అధికారులు ఖచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా ఆదేశించారు. కార్యక్రమంలో సంబందిత ఏసిపి రాములు, ఎఓ రామోహన్, జిల్లా సంబంధిత శాఖల అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పాలెంలో పశు వైద్య శిబిరం



**బెల్లంకొండ, జనవరి 20 (నిఘా న్యూస్):** నాగిరెడ్డి పాలెం గ్రామంలో సోమవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం 70 పశువులకు చికిత్స చేయడం జరిగినది.14 ఎదకు రాని పశువులకు,23 గేదెలకు నట్టల మందు, 31 దూడలకు నట్టాల మందు,50 జీవాలకు టీకాలు వేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్రామ పెద్దలు,పశు వైద్యులు డాక్టర్ జి. బాలకృష్ణారెడ్డి పశు వైద్యశాల సిబ్బంది, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తాం


## ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

**గోకవరం, జనవరి 20 (నిఘా న్యూస్):** నిరుపేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కలనెరవేర్చాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని, భారతీయ జనతా పార్టీ నాయకులు, రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు కోరారు. స్థానిక తంటికొండ రోడ్డులోని బీజేపీ నియోజకవర్గ కార్యాలయంవద్ద సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తరింప చేస్తామని వెల్లడించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి ఎవరెవరు అర్హులు, ఎలా అప్లై చేసుకోవాలి, కావలసిన పూర్తి సమాచారం, తదితర వివరాలను, తాము అందిస్తామన్నారు. మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను నిరుపేదలకు, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందేలా భారతీయ జనతా పార్టీ తరుపున



చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధిలో భారతదేశాన్ని బీజేపీ ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుందన్నారు. రాష్ట్రంలో కేంద్రం నుండి వస్తున్న నిధులతో ప్రతీ పల్లెటూరులోనూ రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు చేపట్టడానికి దరఖాస్తులు ప్రారంభం అయ్యాయన్నారు. లబ్ధిదారులు ఈ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం నియోజకవర్గాల్లో అర్హతలు గల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణాలు చేపట్టడానికి బీజేపీ నాయకులు చర్యలు తీసుకుంటారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న ప్రతి పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లడానికి గ్రామస్థాయిలో బీజేపీ నాయకులు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం తరుపున, నాయకుల పర్యవేక్షణలో అర్హులైన లబ్ధిదారులకు సొంత ఇంటి కళను నిజం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. అమిత్ షా ఆదేశాల మేరకు మూడు నియోజకవర్గాల్లో ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండే విధంగా అలాగే లబ్ధిదారులకు గృహాలు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం బీజేపీ నాయకులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్ మాట్లాడుతూ పథకం పూర్తి వివరాలను ప్రజలు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, డాక్టర్ వల్లూరు జగన్నాథరావు శర్మ , కట్ట కళ్యాణ్ బీజేపీ మండల మాజీ అధ్యక్షులు సత్తి వెంకట్ రెడ్డి, నాయకులు, ఉంగరాల ఆదివిష్ణు, రాయపాటి గోవింద్, బత్తుల నానాజీ, డి. నరసింహారావు, ఎం. నాగేశ్వరరావు, రామకృష్ణ, సత్యనారాయణ, బలిజ బాబురావు, ఏం. పద్దరాజు, ప్రసాద్, మందపాటి సతీష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 26 నుంచి రైతు భరోసా పథకం ప్రారంభం: డేగల



**వలిగొండ, జనవరి 20 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం జనవరి 26 నుంచి రైతు భరోసా పథకం ప్రారంభం అవుతుంది అని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు డేగల అంజయ్య యాదవ్ అన్నారు. గత తెరాస ప్రభుత్వం సాగుకు పనికిరాని భూములకు వెంచర్ గుట్టలకు రైతు బంద్ నిధులను దుర్వినియోగం చేశారని ఏద్దెవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు పనికిరాని భూములపై సర్వే చేసి గ్రామ సభ అనుమతితో తొలిగిస్తారని పేర్కొన్నారు. సాగు చేసే భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందని ఈ నెల 26 నుండి రైతు అకౌంట్ లో డబ్బులు ప్రభుత్వం జమ చేస్తారని అన్నారు.

## పలమనేరులో.. అడిషినల్ కోర్టును ఏర్పాటు చేయించండి



**పలమనేరు, జనవరి 20 (నిఘా న్యూస్):** పలమనేరులో అడిషినల్ కోర్టును త్వరగా ఏర్పాటు చేయించాలని పలమనేరు బార్ అసోసియేషన్ నాయకులు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ రెడ్డిని ఆయన కార్యాలయంలో సోమవారం కలిసి విన్నవించారు. పలమనేరుకు అడిషినల్ కోర్టు కొరకు హైకోర్టు సిఫార్సు చేసిందని కోర్టు మంజూరు అయినప్పటికీ గత ప్రభుత్వంలో ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వరకు వచ్చి పనులు ఆగిపోయాయన్నారు. పుంగనూరు, కుప్పంలలో ఇప్పటికే అడిషనల్ కోర్టులను ఏర్పాటు చేశారని సుమారు 5500 కేసులు పైగా ఉన్నటువంటి పలమనేరులో అడిషనల్ కోర్టు లేకపోవడంతో 20 ఏళ్లకు పైగా ఉన్న కేసులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి త్వరితగతిన పలమనేరులో అడిషనల్ కోర్టును ఏర్పాటు చేయించాలని వారు కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీపతి,కార్యదర్శి భరకత్,న్యాయవాదులు ఎల్. భాస్కర్, లోకేష్, జె.సుబ్రహ్మణ్యం,లక్ష్మణ్,రెడ్డెప్ప,మునిరాజు, సుబ్బారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంబాభిషేకానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**పలమనేరు, జనవరి 20 (నిఘా న్యూస్):** పెద్దపంజాణి మండలం గోనమాకుల పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విద్యా వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవానికి చేయాలని పంజాని మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని సోమవారం ఆహ్వానించారు. ఈనెల 22, 23,24 వ తేదీలలో ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరగనున్నాయని చివరి రోజు నూతన విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు అమరనాథ రెడ్డి, మాజీ ఇంటలిజెన్స్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం రెడ్డి,ఆలయ ధర్మకర్త నాగభూషణం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

### స్మార్ట్ సిటీ పనులను పరిశీలించిన కమిషనర్ మౌర్య



**తిరుపతి, జనవరి 20 (నిఘా న్యూస్):** స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో చేస్తున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతున్న సిటీ ఆపరేషన్ సెంటర్(నగరపాలక సంస్థ కార్యాలయం), మల్టి లెవల్ కార్ పార్కింగ్, గరుడ వారధి లో పెండింగ్ లో ఉన్న సుందరీకరణ, మురుగునీటి కాలువలు, వినాయక సాగర్ వద్ద పెండింగ్ లో ఉన్న కూరగాయల మార్కెట్, స్విమ్మింగ్ పూల్ పనులను ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీ అధికారులతో కలసి సోమవారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో బాగంగా నగరంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.అన్ని అభివృద్ధి పనులకు గడువు ఇవ్వడం జరిగిందని అన్నారు.అన్ని గడువు లోపు నాణ్యతలో పూర్తి చేయాలని అన్నారు. కొర్లగుంట వద్ద మురుగునీటి కాలువ నిర్మాణంపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈఈ చంద్రశేఖర్,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రాజు, మధు, రమణ, లలిత, వెంకట ప్రసాద్, ఏసిపి. బాలాజి, ఏ ఈకాం ప్రతినిధి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన తరువాతే వర్గీకరణ చేపట్టాలి

### దళిత సంక్షేమ సేవా సంఘం




**తిరుపతి, జనవరి 20 (నిఘా న్యూస్):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కులగణన చేసిన తరువాతే వర్గీకరణ చేయాలంటూ దళిత సంక్షేమ సేవా సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా ముందు ఆంజనేయులు, గోపాలయ్య,గోపి, దేవేంద్ర తదితరులతో కలిసి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వారి అభివృద్ధి కోసం ఉపయోగించాలన్నారు. అలాగే బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈనెల 21న చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో జరుగు ఎస్సీ ఎస్టీ ఏకసభ్య కమిషన్ హాజరు కావాలని కోరారు.

## సేంద్రియ ఆహారాన్ని తినండి ఆరోగ్యంగా ఉండండి

**బెల్లంకొండ, జనవరి 20 (నిఘా న్యూస్):** ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించినటువంటి ఆహార ఉత్పత్తులు, కూరగాయలు, పండ్లు తినడం వలన మానవులందరూ ఆరోగ్యంగా ఉంటారని బెల్లంకొండ మండలం మార్కెటింగ్ డీఎం ఎంటీ హాజరబి అంజలి అన్నారు.సోమవారం బెల్లంకొండ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎటువంటి రసాయనాలు లేకుండా ప్రకృతి వ్యవసాయ విధానంలో ఏ గ్రేడ్, ఏటీఎం,పెరటి తోటలు లలో పండించినటువంటి ఆకుకూరలు, తోటకూర, పాలకూర ,కొత్తిమీర, పుదీనా దుంప జాతి అయినా క్యారెట్, బీట్రూట్ కూరగాయలు టమోటా, చిక్కుడు, దోస బీర పలు రకాల ఉత్పత్తులను రైతులు వద్ద నుండి సేకరించి విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులు, స్థానికులు కూరగాయలను,పండ్లను కొనుగోలు చేయడం జరిగింది. ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో బెల్లంకొండ మండలం మార్కెటింగ్ ఎంటి అంజలి, వాల్యూ చైన్ ఎన్ ఎఫ్ ఎఫ్




తేజశ్రీ, మెంటర్ శ్రీ రామయ్య, డి ఎం ఎం టి హజరభి యూనిట్ ఇంచార్జ్ మాధవి, శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎఫ్ ఇంటెన్స్ పాల్గొన్నారు.

## మా నాయకుడు 100 కోట్ల అవినీతి చేయలేదు

- రాజకీయ లబ్ధి కోసం మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై ఆరోపణలు
- ఆరోపణలు రుజువు చేస్తే శాశ్వతంగా రాజకీయాలకు దూరం
- ఘట్కేసర్ మండల ఉమ్మడి కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేష్

**ఘట్ కేసర్, జనవరి 20 (నిఘా న్యూస్):** రాజకీయ లబ్ధి కోసం మా నాయకుడిపై అభియోగము మోపితే సహించేది లేదని ఘట్కేసర్ మండల ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిగుడా గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అవినీతి చేశాడని మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆరోపణను తీవ్రంగా ఖండిస్తూ ఘాటుగా హెచ్చరించారు. ఏకశిలా వెంచర్ పై ప్రేమ ఉంటే పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం పాలించింది. ఆ



పాలనలో తమరు భాగస్వాములుగా ప్రజాపతినిధులుగా ఉన్నారు, అప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. తమరు ఎంపీపీగా ఐదు సంవత్సరాలు ఉన్నప్పుడు ఈ ఏకశిలా తమరికి కనబడలేదా ? లావాదేవీలు ఏమైనా తమరికి అందలేదా, అప్పుడు ఎందుకు మాట్లాడలేదు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు 100 కోట్ల అవినీతి చేశారని అనడం సిగ్గుచేటు అన్నారు. ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడైన అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే తాము రాజకీయ సన్యాసం తీసుకుంటామని తెలిపారు. ఏనుగు సుదర్శన్ రెడ్డి రాజకీయ ఓట్ల కోసం ఇతరులపై విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి తప్పు చేస్తే శాశ్వతంగా రాజకీయానికి దూరంగా ఉంటామని సవాల్ విసిరారు.

## మారెడ్డి వెంకట నర్సయ్యకు ఘన నివాళులు

**ఖమ్మం, జనవరి 20 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత,మాజీ ఎంపీ,నామ నాగేశ్వరరావు మేనమామ మారెడ్డి వెంకట నర్సయ్య ఇటీవల మరణించిన విషయం విధితమే కాగా ఆయన దశ దిన కర్మ సోమవారం ఖమ్మంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు తో పాటు వారి కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఆయన సతీమణి చిన్నమ్మ, వారి కుమారుడు భవ్యతేజ, నామ సోదరుడు నామ రామారావు వారి కుమారుడు సాయిరాం, సోదరులు సీతయ్య వారి కుమారుడు తరుణ్, కృష్ణయ్య, సోదరిమణులు ధనమ్మ వారి కుమారుడు శ్రీను,రవి మరో సోదరి తులసమ్మ వారి కుటుంబ సభ్యులుతో పాటు వెంకట నర్సయ్య ముగ్గురు కుమారులు మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావులు వెంకట నర్సయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సినీ నటుడు తొట్టెంపూడి వేణు, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, కొండబాల కోటేశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, నల్లమల వేంకటేశ్వరరావు, మాజీ మహిళా కార్పొరేషన్ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల్ శ్రీను, డిసిసిబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు



బొమ్మెర రామూర్తి,తాళ్లూరి జీవన్ కుమార్,ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, కార్పోరేటర్లు కర్నాటి కృష్ణ, దండా జ్యోతి రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కల్లూరు మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్, ఎన్ రవి, మధిర బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్, కొఠారి రాఘవరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, బిక్కి కృష్ణప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు, బిఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, చింతకాని మండల మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, వంకాయలపాటి లచ్చయ్య, మంకెన రమేష్, బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, అశ్వారావుపేట మండలం నుండి కాసాని చంద్రమోహన్, మట్టూరి మోహన్, మాజీ ఎంపీపీ జల్లెపల్లి శ్రీరామ్ మూర్తి, చంద్రుగొండ మండలం నుండి సూర వెంకటేశ్వరరావు, వంకాయలపాటి బాబురావు, భూపతి రమేష్, కళ్లెం వెంకటేశ్వర్లు, ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మోరంపూడి ప్రసాద్ రావు, గోడ్డేటి మాధవరావు, తన్నీరు రవి, బత్తుల శ్రీను,చుంచు విజయ్, టిడిపి నాయకులు కొండబాల కరుణాకర్, పాలడుగు కృష్ణ ప్రసాద్, నాగార్జునపు శ్రీను, మల్లెం పాటి అప్పారావు, కర్నాటి అశ్వినీ, నలమల రంజిత్, రాజేశ్వరి, మోతుకూరి శ్రీను, సామినేని సతీష్, శేషగిరిరావు, వాకదాని కోటేశ్వరరావు, బిఆర్ఎస్ యువజన నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారుక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



**వరంగల్, జనవరి 20 (నిఘా న్యూస్):** ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల, హనుమకొండ లో సోమవారం రోజున కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్-ఎస్) ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ హన్మకొండ వారి సౌజన్యంతో పేద విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్.శ్రీధర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు సాదినేని ప్రభాకర్ రెడ్డి, జాతీయ యువజన అవార్డు గ్రహీత గంగోజు నరేష్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్ కురుమ అధ్యాపకులు ఎం.విష్ణుకాంత్,వి.రాజశేఖరరెడ్డి,పి.విజయ్‌కుమార్, ఎం.సమ్మయ్య, ఎం.డి.ఖాదర్ బాబా, రాజ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నెరేడ్ మెట్ బిజెపి అధ్యక్షులుగా ఆదిత్య



**మల్కాజిగిరి, జనవరి 20 (నిఘా న్యూస్):** నెరేడ్ మెట్ డివిజన్ బీజేపీ సమావేశం సోమవారం డిఫెన్స్ కాలనీలో కార్పొరేటర్ కొత్తపల్లి మీనా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బిజెపి డివిజన్ అధ్యక్షుడిగా ఆదిత్యకు అభినందనలు చెప్పారు. అనంతరం పార్టీ సభ్యుల సహకారంతో డివిజన్‌లో భవిష్యత్తు ప్రణాళికలు, సాధించాల్సిన లక్ష్యాలను చర్చించారు. రాబోయే రోజుల్లో నేరేడ్‌మెట్, యాప్రాల్‌లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని కార్పొరేటర్ మీనా రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, గోపు రమణారెడ్డి, ప్రసన్న, సత్యనారాయణ, పంకజ్ శ్రీనివాసన్, రాజిరెడ్డి, శ్యామ్, ఆకారం సాయి, ఆల్బర్ట్, రాధా కృష్ణ, సురేష్, గ్రీజ, సుమలత, మహిళా నాయకులు, పార్టీ సభ్యులు ఉన్నారు.

## తిరుపతి ఎంపీకి రైతు సంఘాల వినతి పత్రం



తిరుపతి జనవరి 20 (నిఘా న్యూస్): సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి మద్దతుగా అలాగే గత 57 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడైన జగ్జిత్ సింగ్ దల్లెవాల్ కు మద్దతుగా దేశవ్యాప్తంగా ఎస్ కె యం ఆయా ప్రాంత ఎంపీలను కలసి రైతుల డిమాండ్ లపై వినతి పత్రాలు అందజేయాలని పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా సోమవారం తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిలో గురుమూర్తిని రైతు సంఘాల నాయకులు సోమవారం కలసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా నాయకులు పాటూరి వెంకటరత్నం, జిల్లా అధ్యక్షులు రామిశెట్టి వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ రైతు నాయకులు గోపాల్ రెడ్డి,ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి హేమలత, సిపిఐ రైతు సంఘం తరపున చలపతి, పద్మనాభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా నాయకు లతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు చర్చించి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

## సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జనవరి 20 (నిఘా న్యూస్):** అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, స్థానిక 11వ డివిజన్ కవిరాజ్ నగర్, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వే లో తీసుకుంటున్న సమాచారం, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇంటికి సంబంధించి దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్ ద్వారా పూర్తి పారదర్శకంగా సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు, విడతలుగా అర్హులైన ప్రతిఒక్కరికి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు.రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. వివిధ శాఖల ద్వారా, గ్రామ పంచాయతీల ద్వారా ఇచ్చిన మైనింగ్ లీజులు, లే అవుట్ అనుమతులు, ఇటుకబట్టీల, మట్టి తోలకం, నాలా కన్వర్షన్ తదితర అనుమతుల క్రాస్ చెక్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు.పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అందరికి



రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు.జాబితాలో తమ పేరు లేదని, తమ వద్దకు సర్వే కు రాలేదని ఆందోళన వద్దని, ఇటువంటి వారు గ్రామ/వార్డు సభల్లో, ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేయాలని ఆయన అన్నారు. ఇట్టి దరఖాస్తుల పరిశీలన చేసి, అర్హులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని అన్నారు.ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. గ్రామ సభల్లో సర్వే ప్రకారం లబ్ధిదారుల ప్రాథమిక జాబితా ప్రదర్శించడం జరుగుతుందని, అభ్యంతరాల స్వీకరణ, మిస్ అయిన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహశీల్దార్ రాంప్రసాద్, వార్డ్ ఆఫీసర్ అర్చన, అధికారులు, తదితరులు ఉన్నారు.

# నిమ్మఖాని కుంట.. శిఖం భూమిని కబ్జా చేసిన బిఆర్ఎస్ నేత

- వన్నారం గ్రామ శివారులోని కుంట కట్ట,మత్తడి ధ్వంసం
- జిల్లా కోర్టులో మత్స్యకార సంఘం ఫిర్యాదు
- కబ్జా చేయడం తప్పని మత్స్యకార సంఘానికి రాసిచ్చిన నేత
- అక్రమంగా ఇచ్చిన విద్యుత్ కనెక్షన్ల తొలగింపు
- కుంట వద్ద ఆందోళన చేసిన మత్స్య సహాకార సంఘం



**కరీంనగర్, జనవరి 20 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా వన్నారం గ్రామ శివారులో నిమ్మఖాని కుంట కట్టను, మత్తడిని ధ్వంసం చేసి కుంటలోని శిఖం భూమిని ఓ బీఆర్ఎస్ నేత ఆక్రమించడని కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వన్నారం గ్రామ మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం సభ్యులు ఆందోళన చేశారు. వివరాల్లో వెళితే సోమవారం కొత్తపల్లి శివారులోని రాణిపురం తాలుకలోని నిమ్మఖాని కుంటవద్ద మత్స్యకారులు నిరసన తెలిపారు. తమ కులవృత్తి అయిన చేపలు పెంపకం, అమ్మడం చేస్తు జీవిస్తుంటాము. అదే విధంగా తమ గ్రామం వన్నారంలోని నిమ్మఖాని కుంటలో గతంలో 10 లక్షల విలువ చేసే చేప పిల్లలను సదరు నిమ్మఖాని కుంటలో వదలి పెంచుకుంటున్నమన్నారు. అయితే గత కొద్ది సంవత్సరాలుగా కొత్తపల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్ మండల నేత, కొత్తపల్లి మున్సిపల్ కౌన్సిలర్ అయిన బండ గోపాల్ రెడ్డి నిమ్మఖాని కుంటలో మత్తడిని ధ్వంసం చేసి, కుంట శిఖం భూమిని ఆక్రమించడని, నిమ్మఖాని కుంటలో బావిని సైతం తవ్వించడాని వన్నారం గ్రామ మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం సభ్యులు ఆరోపిస్తున్నాడు.

అదే విధంగా రాణిపురంకు చెందిన బెర్నరెడ్డితో పాటు మరికొందరు వ్యక్తులు నిమ్మఖాని కుంటలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ మోటర్లు వేసి కుంటలోని నీటిని తోడేస్తున్నారన్నారు. అయితే 2003 లో సదరు బీఆర్ఎస్ నేత కుంటను ఆక్రమించిన సమయంలో జిల్లా కోర్టులో దావా ఉంటే తప్పును ఒప్పుకొని ఎప్పుడు కబ్జా చేయనని మత్స్యకార సంఘం నాయకులతో అగ్రిమెంట్ రాసిఇచ్చాడని గుర్తు చేశారు. సోమవారం మధ్యాహ్నం 12గంటలకు వన్నారం గ్రామ మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం సభ్యులు దాదాపు 50 కుటుంబాలతో ఆందోళన చేయడంతో అక్రమంగా నిమ్మఖాని కుంటలో వేసిన విద్యుత్ మోటర్ల కనెక్షన్ ను కొత్తపల్లి విద్యుత్ శాఖ అధికారులు తొలగించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిమ్మఖాని కుంటలో నీటిని తోడేయకుండా, కుంటను కబ్జా చేయకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆందోళనలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ బాసవేణి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అందె రాజు, ఉపాధక్షుడు కొండ్ర శ్రీనివాస్, అందె రాచమల్లు, గుండ్ల రాజు, కొండ్ర లక్ష్మీ, అందె లక్ష్మి, కొండ్ర వరాల లక్ష్మీ, భాగ్యమ్మ, రుద్రవేణి స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## దోపిడి కోసమే... పార్టీలు మారి సొంత ఎజెండాను అమలు చేసిన నేతలు

- శంకుస్థాపనలకే పరిమితమైన అభివృద్ధి
- సంవత్సరాలు గడుస్తున్నా పెండింగ్ పనులు పూర్తి చేయలేని పాలకవర్గం
- విమర్శలు గుప్పించిన ఆదివాసి సంఘాల నేతలు

**ఇల్లందు, జనవరి 20 (నిఘా న్యూస్):** ఐదేళ్ల పాలనలో బిఆర్ఎస్ మాటున అభివృద్ధి పేరుతో దోచి.పార్టీ మారిన పాలకవర్గం గడిచిన కాలంలో పట్టణానికి వరగబెట్టింది ఏమీ లేదని మునిసిపల్ ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు. అధికార పార్టీలో చేరి పార్టీ ఎజెండా పక్కనేట్టి సొంత ఏజెండాను అవలంబిస్తూ పట్టణాన్ని అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటూ స్టేట్మెంట్లు ఇచ్చే తీరు నేడు సిగ్గు పడేలా ఉందన్నారు. పట్టణానికి పాలకవర్గం సేవలు చెప్పుకునేలా ఉన్నాయా వాళ్ల ఆధిపత్యం కొరకు గడిచిన ఐదేళ్లలో కుమ్ములాటలతోనే కాలం వెళ్ళబుచ్చారని ఇక అభివృద్ధి ఎక్కడ అంటూ ఆరోపణ చేసిన ఆదివాసి సంఘాలు.పదవిని అడ్డుపెట్టుకొని ప్రజాధనాన్ని లూటీ చేసిన పాలకవర్గం తీరు ప్రజల పాలిటి శాపంగా మారిందని విమర్శించారు. పదవి కాలం పూర్తవుతుందనే ఆతృతతో ఓట్ల కోసం ప్రజలను తమ వైపు తిప్పుకోడానికి వార్డులలో స్పెషల్ డ్రైవ్ చేపడితే అభివృద్ధి చేసినట్లేనా అంటూ ప్రశ్నించారు. శంకుస్థాపన లు చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇస్తూ కోట్ల అభివృద్ధి పేపర్లకే పరిమితమైందని ఆరోపించారు. మొదలెట్టిన ఏ ఒక్క పని కూడా ముందుకు సాగలేదని వాటిని చేయించడం చేతగాని ఇలాంటి అసమర్థత గల పాలకవర్గని ఎక్కడ చూసి ఉండరని అన్నారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కమిషన్లు దండుకుంటూ అభివృద్ధిని మూలాన పడేయడం నేతలకే సాధ్యమైందన్నారు. పాలకవర్గానికి చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్ల కాలంలో తాను చేసిన పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రామ్ దేవ్‌పై అరెస్ట్ వారెంట్ జారీ




**న్యూఢిల్లీ, జనవరి 20 (నిఘా న్యూస్):** కేరళ కోర్టుకు హాజరు కాకపోవడంపై రామ్ వ్ బాబా, బాలకృష్ణలపై అరెస్ట్ వారెంట్ జారీ కేరళలోని పాలక్కాడ్ లోని ఒక మెజిస్ట్రేట్ కోర్టుకు హాజరు కానందుకు పతంజలి ఆయుర్వేద సహ వ్యవస్థాపకుడు బాబా రామ్ దేవ్, బాలకృష్ణపై బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ అయింది. పతంజలి అనుబంధ సంస్థ దివ్య ఫార్మసీ తన మందులు మధుమేహం, కరోనాను నయం చేస్తాయని తప్పుదారి పట్టించే ప్రకటనలను ప్రచురించిందని గతేడాది కేసు నమోదైంది. కేరళ అంతటా రామ్ దేవ్ పై ఇదే తరహాలో 10 కేసులు నమోదయ్యాయి.


## పదవ తరగతి బాలిక ఆత్మహత్య



**తూప్రాన్, జనవరి 20 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో నివాసం ఉంటున్న గుర్రపుగారి సుధాకర్ చిన్న కూతురు సహస్ర (15) తూప్రాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతుంది. ఇదిలా ఉండగా పదవ తరగతి పరీక్షలు సమీపించడంతో తల్లిదండ్రులైన సుధాకర్ మమతలు నువ్వు అక్కలాగా చాలా బాగా చదువుకొని టెన్త్ లో పాస్ కావాలని మందలించారు. నాకు చదువు అబ్బడం లేదని ఎంత చదివినా గుర్తుకు రావడం లేదని మనస్థాపానికి గురైన బాలిక తల్లిదండ్రులు కూలి పని నిమిత్తం బయటకు వెళ్లగా, పెద్దమ్మాయి కాలేజీకి వెళ్లిపోవడానికి గమనించిన సహస్ర రేకుల షెడ్డుకు సున్నితో ఉరి వేసుకుని చనిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనస్థలికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు

## పెద్ద గుట్టను చెరబట్టిన ఆంధ్ర కాంట్రాక్టర్లు

- అనుమతులను రద్దు చేయించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి
- ఆంధ్ర కాంట్రాక్టర్లను తరిమికొడదామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల పిలుపు



**పెబ్బేరు, జనవరి 20 (నిఘా న్యూస్):** గత ప్రభుత్వంలో మైనింగ్ పనులను దక్కించుకొని ప్రజలకు వ్యతిరేకంగా పనులు చేస్తున్న ఆంధ్ర కాంట్రాక్టర్లను తరిమికొడదామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం పెబ్బేరు మండలం శాఖాపూర్ గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఆ గ్రామ శివారులోని పలుగురాళ్ల మైనింగ్ గుట్టను ప్రజలతో కలిసి సందర్శించారు.గుట్టపై రాళ్ళను తవ్వుతున్న యంత్రాలు పనులు చేస్తున్న ఎస్వీఆర్ సిబ్బందిని అనుమతులపై ఆరా తీశారు. అనుమతులు చూపించడంలో నిర్లక్ష్యం చేయడంతో మైనింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడగా అనుమతులపై సమాధానం దాట వేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం విలేకరులతో రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ పలుగురాళ్ల గుట్ట పశువులకు గొర్రెలకు, మేకలకు ఆధారంగా ఉంటుందని పనులు ప్రారంభమైనప్పుడే ప్రజలు నిరసన వ్యక్తం చేశారు.కానీ పనులు తీసుకున్న ఎస్.వి.ఆర్ కాంట్రాక్టర్ గ్రామస్థుల ఆందోళన పట్టించుకోకుండా ఎదేచ్ఛగా భారీ యంత్రాల సహాయంతో బ్లాస్టింగ్ చేసి గుట్టను తవ్వి సొమ్ము చేసుకుంటున్నాడన్నారు.బ్లాస్టింగ్ చేయడంతో ఇండ్లు దెబ్బతినడమే కాకుండా సమీప పొలాలలో రాళ్లు మట్టి పడి పంటలకు ఇబ్బంది కలగడంతో పాటు రైతులు సైతం బిక్కు బిక్కు మంటు పొలాల దగ్గరకు వెళ్తున్నారన్నారు.ప్రజలకు రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న అడిగే నాథుడు కరువయ్యాడని, సాధించుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన నాయకులు ఉమ్మడి రాష్ట్రంలో జరిగినట్లుగానే ఆంధ్ర కాంట్రాక్టర్లు దోపిడీకి పాల్పడడం చూస్తే వాటా ఉన్నట్లు అర్థమవుతుందన్నారు.గత పాలకుల తప్పిదాలను ప్రజా ప్రభుత్వం చేయడం సహించరానిదన్నారు. వనపర్తి ఎమ్మెల్యే జోక్యం చేసుకొని కాంట్రాక్టు రద్దు చేయించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ని, జిల్లా మైనింగ్ అధికారి గోవిందరాజులను కలిసి తాటిపాముల గ్రామంలో ఆర్ బి ఆర్ క్రషర్ యాజమాన్యం చేస్తున్న బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించాలని, అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రజలను కాపాడాలని వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్,జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు,పెద్దమందడి మండల అధ్యక్షుడు అన్నెల రమేష్ సాగర్ నాయకులు రాఘవేందర్ గౌడ్,గౌతమ్ శంకర్, దేవర శివ,మ్యాదరి రాజు,వసంత చారి,నాగరాజు యాదవ్, గ్రామస్తులు సంద కేశవులు,ఎనుముల మన్యం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోల్పోయిన కూడా పోరాటపటిమ పోలేదన్న రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ కార్మిక విభాగం పోరాడుతుందనీ కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

- హైదరాబాద్, జనవరి 20 (నిఘా న్యూస్):

## శబరిమల ఆలయం మూసివేత




**కేరళ, జనవరి 20 (నిఘా న్యూస్):** కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో మండలపూజ, మకర విళక్కు వార్షిక పూజలు వైభవంగా ముగిశాయి. దీంతో సోమవారం ఉదయం ఆలయాన్ని మూసివేసినట్లు ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డు అధికారులు వెల్లడించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. ఈ సీజన్లో 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నట్లు తెలిపారు.

## 17వ బెటాలియన్... కానిస్టేబుల్ లకు ఈతలో శిక్షణ



**ముస్తాబాద్, జనవరి20 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ దుర్గ స్విమ్మింగ్ పూల్ లో సోమవారం 17వ బెటాలియన్ కమాండెంట్ గంగారాం ఆధ్వర్యంలో బెటాలియన్ కానిస్టేబుల్ లకు ఈత పోటీలు నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు (ఎస్ డి ఆర్ ఎఫ్) రాష్ట్రంలో విపత్తు నివారణ చర్యల్లో భాగంగా నిర్వహించే సహాయక కార్యక్రమాలలో పాల్గొనబోయే బెటాలియన్ పోలీసులకు ఈతలో ప్రావీణ్యం కలిగి ఉండాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సంభవించే విపత్తు నివారణ చర్యలలో వీరంతా పాల్గొనడానికి ముందస్తుగా శిక్షణ ఇప్పించామని బెటాలియన్ కమాండెంట్ గంగారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్,రమేష్ లు ఎస్ఐ నరేష్,సంతోష్,శ్రీధర్ లతో పాటు దాదాపుగా 150 మంది బెటాలియన్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

**శిక్షణకు అనుకూలమైన స్విమ్మింగ్ పూల్..**

మండల కేంద్రంలో గల శ్రీ దుర్గా స్విమ్మింగ్ పూల్ ఈత నేర్చుకోవడానికి, శిక్షణ ఇవ్వడానికి అనుకూలంగా ఉంది.స్విమ్మింగ్ పూల్ నిర్వహకులను అభినందించారు.

**సామాజిక బాధ్యతగా..**

శ్రీ దుర్గ స్విమ్మింగ్ పూల్ వ్యాపార దృక్పథంతో కాకుండా, సామాజిక బాధ్యతగా ఎంతోమంది పిల్లలకు ఉచితంగా స్విమ్మింగ్ నేర్పిస్తున్నామని పుల్లూరు రవి తెలిపారు.

# పోలీసుల స్పోర్ట్స్ మీట్ ప్రారంభం







- పోలీసులకు ఫిట్నెస్ తప్పనిసరి
- క్రీడలతో పని ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉంటాము

**హైదరాబాద్, జనవరి 20 (నిఘా న్యూస్):** క్రీడలు, ఆటలతో శారీరక దారుఢ్యం పెరగడంతో పాటు, పని ఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా ఉంటారని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ అన్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో గోషామహల్ స్టేడియంలోస్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025ను నిర్వహించారు. సోమవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ క్రీడాకారులు సైనా నెహ్వాల్, పి.కష్యప్, పోలీస్ కమిషనర్ సివి ఆనంద్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడలు ప్రారంభించిన అనంతరం సైనా నెహ్వాల్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో రాణించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నాకు స్పోర్ట్స్‌లో ఎలాంటి ఆటలు అయినా చాలా ఇష్టమని పేర్కొన్నారు. తాను భారతదేశం తరుపున ఆడినప్పుడు చాలా గర్వంగా ఉంటుందని తెలిపారు. మన దేశంలో చాలా మంది టాలెంట్ ఉన్న వారు ఉన్నారని, ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలని, ఫిట్‌గా ఉండాలని అన్నారు. తనను ఈ స్పోర్ట్స్ మీట్ కి ఆహ్వానించినందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. పరుపల్లి కష్యప్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగము చాలా టఫ్ తో కూడుకున్న ఉద్యోగమని, పోలీసులు ఆటల పోటీలలో పాల్గొనడము వలన మంచి ఆరోగ్యముగా, హూషారుగా ఉంటారు అని తెలిపారు. మీరు అందరు ఫిట్ నెస్ మీద శ్రద్ధ వహించాలని సూచించారు. సిపి సివి ఆనంద్ మాట్లాడుతూ ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనాల్సి ఉంటుందని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో ముఖ్యమని అన్నారు. ఈ క్రీడల ద్వారా మీ శారీరక దారుఢ్యం పెరగడంతో పాటు, పని ఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా ఉంటారని సిపి తెలిపారు. 2025 ఆన్యువల్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ ను 14 కంటింజెట్ లో 24 రకాల వివిధ క్రీడలు, ఆటలతో నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈసారి టీంలు ఎక్కువగా ఉండటం వల్ల 4రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమములో విక్రమ్ సింగ్ మాన్ అడిషినల్ సిపి (లా అండ్ ఆర్డర్), పి.విశ్వప్రసాద్ అడిషినల్ సిపి ట్రాఫిక్, రక్షిత కృష్ణ మూర్తి డిసిపి (సిఎఆర్ హెడ్ క్వార్టర్స్), పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభానికి సిద్ధమైన అంబర్ పేట ఫ్లైఓవర్






- 1.625 కిలోమీటర్ల పొడవు రూ.445 కోట్లతో నిర్మాణం
- సుదీర్ఘకాలం కొనసాగిన పనులు

**అంబర్‌పేట, జనవరి 20 (నిఘా న్యూస్):** ఎట్టకేలకు అంబర్‌పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధమైంది. దాదాపు ఐదేళ్ల క్రితం ప్రారంభమైన ఫ్లైఓవర్ పనులు సుదీర్ఘకాలం కొనసాగి ఇప్పటికీ పూర్తయ్యాయి. రూ.445 కోట్లతో గోల్నాక హ్యాపీ హెూమ్స్ నుండి చే నెంబర్ చౌరస్తా మీదుగా అంబర్ పేట ముక్రం హెూటల్ వరకు 1.625 కిలో మీటర్ల పొడవుతో నాలుగు లేన్లతో ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కొనసాగింది. నగర నడిబొడ్డున కేంద్ర ప్రభుత్వ నిధులతో నేషనల్ హైవే అథారిటీ నిర్మించిన మొట్టమొదటి ఫ్లైఓవర్ ఇది కావడం విశేషం. అయితే ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.140 కోట్లను ఇచ్చింది. 2018లో ఈ పనులకు శంకుస్థాపన జరగగా 2021లో పనులను ప్రారంభించారు. ఈ పనులు 2023చివరి నాటికి పూర్తి చేయాల్సి ఉంది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి మొదట వ్యయం రూ.216 కోట్లుగా అంచనా వేయగా ఇందులో రూ.117కోట్లు సైచర్ కాస్ట్ కాగా, రూ.99కోట్లు భూసేకరణ కోసం ఖర్చవుతుందని అధికారులు భావించారు. అయితే కొన్ని కారణాలతో ఫ్లైఓవర్ రూట్ మార్చడం. భూసేకరణ అధికం కావడం, గడువు మించి పోవడంతో రూ.445 కోట్ల అంచనాతో ప్రణాళికను రూపొందించారు. ఇందులో రూ.205 కోట్లు స్ట్రెచర్ కాస్ట్ రూ.180 కోట్లు భూ సేకరణ కోసం వ్యయం చేశారు.

**తీరనున్న వాహనదారుల కష్టాలు..**

అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి కావడంతో వాహనదారుల కష్టాలు తీరనున్నాయి. త్వరలో ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తుండడంతో ఉప్పల్ నుంచి చాదర్ ఘాట్ వైపుకు, నగరం నుండి వరంగల్ హైవే వైపు వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ లేని ప్రయాణం చేసే అవకాశం ఉంది. అదేవిధంగా ప్రయాణ సమయం కూడా తగ్గుతుంది. అంబర్ పేట ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. చే నంబర్, శ్రీ రమణ సిగ్నల్ తగలకుండా వాహనదారులు ఈజీగా వెళ్లే వెసులుబాటు కలుగుతుంది. పనులు పూర్తి కావడంతో ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబర్ పేట ఫ్లైఓవర్ ప్రారంభించనున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఎవరు ప్రారంభిస్తారోననే దానిపై అధికారులు ఇంతవరకు క్లారిటీ ఇవ్వలేదు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com